రానున్న 40 రోజుల్లో..

- 30 లక్షల మిర్చి టిక్కీల విక్రయం జరిగేనా.?
- సంక్రాంతి నుంచి యార్డులో సీజన్ ఆరంభం
- కోల్డ్ స్టోరేజీలలో నేటికీ 40 లక్షల టిక్కీల నిల్వ



8

హోరాహోరీగా ఏఎన్‌యూ వాలీబాల్ పోటీలు

మద్దతు ధర పెంచాలి

వినతుల వెల్లువ

ఏటేటా సాగు వ్యవయం పెరుగుతోంది. ఇందుకు తగ్గట్టుగా వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర పెంచి తమను ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. ఆరుగాలం కష్టపడి పంటించిన పంటలను తుఫాన్‌లు, అకాల వర్షాల నుంచి కాపాడుకునేందుకు టార్పాలిన్ పట్టల అవసరం ఉందని అధికారుల దృష్టికి తెస్తున్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం పట్టలను పంపిణీ చేసిందని, వైసీపీ ప్రభుత్వం పంపిణీ నిలిపివేసిందని చెబుతున్నారు. రాయితీపై టార్పాలిన్ పట్టలు పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరువచేయడం.. పంటల సాగు వ్యయం తగ్గించి వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం చేపట్టిన వినూత్న కార్యక్రమం రైతన్నా.. మీకోసంలో అన్నదాతల నుంచి మంచి స్పందన లభిస్తోంది. నూతన సాగు విధానలపై రైతులను చైతన్య పరుస్తున్నారు. ప్రకృతి సాగును చేపట్టాలని సూచిస్తున్నారు. ఈ నెల 29 వరకు కార్యక్రమం జరగనుంది. ప్రతి రోజు ఒక్కో బృందం 90 ఇళ్లకు వెళ్లి రైతులను కలసి పంటల సాగు వివరాలను తెలుసుకుంటోంది. ఈ నెల 30 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు రైతు కుటుంబాల నుంచి సేకరించిన వివరాలను సంకలనం చేయడంతో పాటు విశ్లేషణ చేస్తారు. 3న సీజన్లకు కార్యాచరణ ప్రణాళిక ఖరారు చేయడానికి రైతు సేవా కేంద్రాల్లో వర్క్‌షాపు నిర్వహిస్తారు. 2025-26 రబీ, 2026 ఖరీఫ్, 2026-27 రబీ సీజన్‌లలో పంటల సాగుపై వర్క్‌షాపులో రైతులు తెలియజేసిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని సాగు ప్రణాళికలు గ్రామాల వారీగా రూపొందిస్తారు.

- టార్పాలిన్ పట్టలు, తైవాన్ స్ప్రేయర్లు పంపిణీ చేయాలి
- 50 శాతం రాయితీతో శనగ విత్తనం ఇవ్వాలి
- 'రైతన్నా.. మీకోసం'లో అన్నదాతల వినతులు
- అంశాలు ఏపీ ఏఐఎంఎస్ యాప్‌లో అప్‌లోడ్
- మరో మూడు రోజులు కార్యక్రమం నిర్వహణ

రాయితీ పథకాలను పునరుద్ధరించాలి

వైసీపీ ప్రభుత్వం అటకెక్కించిన తైవాన్ స్ప్రేయర్లు పంపిణీని తిరిగి ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన విధంగా (మిగతా 8వ పేజీలో)



మాచర్ల మండలం చింతలతండాలో రైతులకు జింక్ సల్ఫేట్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి

ఇక మేమెందుకు?

ఎమ్మెల్యేలు చెప్పారని నిధులిస్తున్నారు..

జడ్పీటీసీలు అడిగితే ఎందుకివ్వరు..?

'ఎమ్మెల్యే చెప్పారని నాదెండ్ల మండలంలో కోటి రూపాయలు ఇచ్చారు. వాళ్లు అడిగారని జడ్పీ నిధులు ఇస్తున్నప్పుడు మరి మేము అడిగితే ఎందుకు ఇవ్వ డం లేదు?. ఎమ్మెల్యేలు అడిగితే 80 శాతం నిధులు ఇవ్వండి. జడ్పీటీసీలకు కనీసం 20 శాతం అయినా కేటాయించండి. ఈ విషయాలు సరి చేసే వరకు అజెండా ఆమోదం పొందడానికి వీలు లేదు.'

– ఒకటో స్థాయి సంఘంలో జడ్పీటీసీలు



సమావేశం అజెండా తిరస్కరిస్తున్నట్లు చైర్‌పర్సన్ క్రిస్టీనాకు నోటీసు అందజేస్తున్న జడ్పీటీసీలు మస్తాన్‌రావు, చిట్టిబాబు, సిద్ధయ్య

- స్థాయి సంఘ సమావేశాల్లో సభ్యుల అసంతృప్తి
- కోరం లేక రెండు సమావేశాలు వాయిదా
- డిసెంబరు 15 నాటికి విద్యాజ్యోతి మెటీరియల్ : చైర్‌పర్సన్



ఒకటో స్థాయి సంఘం సమావేశం నిర్వహిస్తున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ క్రిస్టీనా, సీఈఓ జ్యోతిబసు

(గుంటూరు సిటీ, ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ స్థాయీ సంఘం సమావేశాలు బుధవారం వాడీవేడిగా జరిగాయి. జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, సీఈఓ జ్యోతిబసు ఆధ్వర్యంలో.. మూడు జిల్లాల అధికారులు పాల్గొన్నారు. పదవి కాలం ముగుస్తున్నా జడ్పీటీసీలకు సరైన నిధులు కేటాయించడం లేదని పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ మండలాలకు కేటాయించే నిధులపై కూడా కనీస సమాచారం ఇవ్వడం లేదని ఆరోపించారు. ఎమ్మెల్యేలు చెప్పారని నిధులు కేటాయించేటప్పుడు.. జడ్పీటీసీలు అడిగితే ఎందుకు కేటాయించరని ప్రశ్నించారు. గత మూడు స్థాయీ సంఘం సమావేశాల్లో చెప్పిన పనులకు కూడా నిధులు ఇవ్వకపోవడం దారుణమన్నారు. అందువల్ల ఒకటవ స్థాయీ సంఘం సమావేశం అజెండాను తిరస్కరిస్తున్నట్లు నోటీసు అందజేశారు. మొత్తం ఏడు స్థాయీ సంఘాల సమావేశాలు జరగ్గా అందులో 2, 3 సమావేశాలు

(మిగతా 8వ పేజీలో)

దివ్యాంగులకు అండగా..

స్వయం సహాయక సంఘాల ఏర్పాటు

- పల్నాడు జిల్లాలో 1233 మంది సభ్యులు

నరసరావుపేట రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం దివ్యాంగ స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నది. పల్నాడు జిల్లాలో 174 దివ్యాంగ స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేశారు. వీటిలో



పాలపాడులోని దివ్యాంగుల స్వయం సహాయక సంఘం

1233 మంది సభ్యులు ఉన్నారు. వీరిలో మహిళలతో పాటు, దివ్యాంగుల పురుషులు కూడా ఉన్నారు. త్వరలో మరిన్ని సంఘాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. క్షేత్రస్థాయి సిబ్బంది దివ్యాంగుల వద్దకు వెళ్ళి వారికి స్వయం సహాయక సంఘాల ఆవశ్యకత, వాటి వల్ల ఒనగూరే ప్రయోజనాలను వివరించడం ద్వారా సంఘాలుగా ఏర్పాటయ్యేందుకు పోత్సహిస్తున్నారు. దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల్లో చేరిన వారికి దివ్యాంగుల చట్టం పై అవగాహన, వారి భద్రత, హక్కులు, సమకూరే సౌకర్యాలు, సభ్యులకు ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు నిపుణులతో కౌన్సెలింగ్, అసెస్‌మెంట్, ట్రీట్‌మెంట్, పునరావాసం తదితర సేవలు అందిస్తారు. నైబర్‌హుడ్ సెంటర్లు ఏర్పాటు చేస్తారు. జీవనోపాధికి ఉపయోగ పడేలా శిక్షణ ఇస్తారు. ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు రుణ సదుపాయం కల్పిస్తారు. ప్రభుత్వం ద్వారా ఒక్కో సంఘానికి రూ 15 వేలు రివాల్వింగ్ ఫండ్ అందజేస్తారు. ఈ నేపథ్యంలో పల్నాడు జిల్లాలో దివ్యాంగులం దరికీ స్వయం సహాయక సంఘాల ఏర్పాటుపై డిఆర్‌డిఏ, మెప్మా అధికారులు అవగాహన కలిగిస్తున్నారు.


నేడే భూమి పూజ

- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు శంకుస్థాపన
- మాడ వీధులు, అన్నదాన కాంప్లెక్స్ తదితర నిర్మాణాలకు..

గుంటూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం ఉదయం 10.55 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. రూ.260 కోట్లతో రెండు దశల్లో చేపట్టనున్న పనులకు సీఎం చేతుల మీదుగా భూమిపూజ జరగనుంది. మొదటి దశలో రూ.140 కోట్లతో వివిధ పనులను చేపట్టనున్నారు. రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారం నిర్మించనున్నారు. ఏడంతస్తుల మహా రాజగోపురం, అర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, అంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్ నిర్మిస్తారు. వీటి నిర్మాణాలకు రూ.48 కోట్లు ఖర్చు కానుంది. ఇక రెండో దశ పనులను రూ.120 కోట్లతో చేపట్టనున్నారు. శ్రీవారి ఆలయ మాడ వీధులు, అప్రోచ్ రోడ్లు, అన్నదాన కాంప్లెక్స్, యాత్రికులకు విశ్రాంతి భవనం, అర్చకులు - సిబ్బందికి క్వార్టర్స్, రెస్ట్ హౌస్, పరిపాలనా భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ వంటి పనులను చేపట్టనున్నారు. ఇప్పటికే ఆలయ నిర్మాణం మొదటి విడత పూర్తయిన నేపథ్యంలో శంకుస్థాపన అనంతరం రెండు, మూడవ విడత పనులు చేపట్టనున్నారు. 4వ విడత పనులకు కూడా త్వరలోనే టెండర్లు పిలుస్తారు.

గత ప్రభుత్వంలో గ్రహణం

తిరుమల తరహాలో రాజధాని అమరావతిలో శ్రీ వేంకటేశ్వరస్వామి (మిగతా 8వ పేజీలో)



వెంకటపాలెంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం

స్థలమూ..రుణమూ..

- భూమిలేని పేదలకు ప్రభుత్వ వరం!
- మూడు సెంట్ల స్థలంతో పాటు రుణం పొందేలా చర్యలు
- నాలుగు రోజుల్లో ముగియనున్న గడువు

నిలువ నీడలేని నిరుపేదలకు, చిన్న గూడు కట్టుకుందామంటే జానెడు జాగా లేని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం గొప్ప వరాన్ని అందించింది. ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణానికి రుణం కూడా ఒకేసారి ఇచ్చేలా చర్యలు చేపట్టింది. అందుకోసం ఇళ్లు లేని నిరు పేదలకు కూడా ఇప్పుడే ఇంటి రుణానికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది.



8

మొక్కజొన్న సీడ్ దందా

మాచర్ల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): లైసెన్సులు ఉండవు.. ధృవీకరణ లేని విత్తనాలను ఉచితంగా అంటగడుతూ.. కొనుగోలు ఒప్పం దాలు లేకుండా.. పల్నాడు ప్రాంతంలో మొక్కజొన్న సీడ్ మాఫియా చెలరేగిపోతోంది. దుర్గి, వెల్దుర్తి, మాచర్ల, కారంపూడి, రెంటచింతల మండలాల్లో రైతులు ఎక్కువగా మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుపై ఆధారపడి ఉన్నారు. వీరిని లక్ష్యంగా చేసుకున్న సీడ్ ఆర్గనైజర్లు మోసానికి పాల్పడుతున్నారు. విత్తనాలను ఉచితంగా ఇస్తున్నామంటూ ధృవీకరణ లేని విత్తనాలను రైతులకు అంటగడుతున్నారు. అత్య.ధిక దిగుబడి వస్తుంద ని ఆశ పెట్టి రైతులతో మొక్కజొన్న సీడ్ సాగు చేయిస్తున్నారు. అయితే వారు చెప్పి నట్లు దిగుబడి రాకపో వడంపై ప్రశ్నిస్తే వ్యాపారుల నుంచి సమాధానం ఉండటంలేదని రైతులు వాపోతున్నారు. గత పంట కాలంలో వెల్దుర్తి మండల రైతులు సీడ్ వ్యాపారుల మాటలు విని మొక్కజొన్న విత్తనాలను సాగు చేశారు. పంట చేతికొచ్చాక దళారి చేతిలో పెడితే వారు హైదరాబాద్ వ్యాపారులకు అప్పజెప్పా



మొక్కజొన్న పంట

రైతులను ముంచుతోన్న మాఫియా

డు. సంవత్సరం గడుస్తున్నా వారి నుంచి నగ దు రాలేదు. రైతులకు ఇవ్వాల్సిన రూ.20 లక్షల్లో సగం దళారి తెచ్చుకుని రైతులకు ఇవ్వలేదు. దీనిపై పంచాయితీ జరిగినా దళారి నుంచి స్పందనలేదు.

నయాపైసా రాలేదు..

మూడెకరాల్లో మొక్కజొన్న సాగు చేసి హైదరాబాద్ వ్యాపారికి అందజేయగా ఏడాదిగా నయాపైసా కూడా ఇవ్వలేదని, మధ్యవర్తుల చుట్టూ తిరుగుతున్నా ప్రయోజనం లేకుండా పోయిందని మండాది గ్రామానికి చెందిన బుజ్జి అనే రైతు వాపోతున్నారు. మిర్చి నష్టాలను భర్తీ చేసుకునేందుకు మొక్కజొన్న సీడ్ సాగు చేస్తే సంవత్సరం గడుస్తున్నా నగదు ఇవ్వలేదని అదే గ్రామానికి చెందిన కోటిరెడ్డి వాపోయారు.

త్వరలో డీజీ లక్ష్మి సేవలు

- జిల్లాలో 319 కేంద్రాలు ఏర్పాటు
- ఒక్కొక్కరికి రూ.3 లక్షలు బ్యాంక్ రుణం

నరసరావుపేట రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మహిళలకు ఆర్థిక ఆసరాతో పాటు ప్రజలకు బ్యాంకింగ్, ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తెచ్చేలా త్వరలో డీజీ లక్ష్మి సేవా కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. డిగ్రీ చదువుకున్న ఎస్‌హెచ్‌జీ మహిళలకు డీజీ లక్ష్మి కేంద్రాల ఏర్పాటుకు అవకాశం ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తుల అప్‌లోడ్, మినీ బ్యాం కింగ్ కేంద్రాలుగా, విద్యుత్ బిల్లులు చెల్లింపులు, పోస్టు ఆఫీస్ సేవ లను ఈ కేంద్రాల ద్వారా ప్రజలకు డీజీ లక్ష్మిలు అందించేలా ఏర్పాటు చేస్తున్నారు. మీ సేవా కేంద్రాల తరహా సీఎస్‌సీ సెంటర్లు మంజూరు జిల్లాలోని



ప్రారంభానికి సిద్ధంగా డీజీ లక్ష్మీ డిజిటల్ సేవ కేంద్రం

ఎనిమిది మున్సిపాలిటీలలో డిజిటల్ సేవా కేంద్రాలు మంజూరయ్యాయి. నరసరావుపేటలో 77, చిలకలూరి పేటలో 65, మాచర్లలో 32, పిడుగురాళ్లలో 35, సత్తెనపల్లిలో 32, వినుకొండలో 42, గురజాలలో 13, దాచే పల్లిలో 23 డీజీ లక్ష్మి డిజిటల్ సేవా కేంద్రాలు ప్రారంభం కానున్నాయి. ఎంపికైన మహిళలకు డిజిటల్ సేవలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న డీజీ లక్ష్మి కేంద్రాల నిర్వాహకులకు మెప్మా ద్వారా రూ.3 లక్షలు రుణం ఇప్పిస్తారు. సాఫ్ట్‌వేర్ అప్లోడ్ చేసిన లాప్ ట్యాబ్‌లు, కేంద్రానికి అవసరమైన ఫర్నిచర్ సమకూర్చుతున్నారు. డిజిటల్ సేవా కేంద్రాలను త్వరలో ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

పంట మార్పిడితో సత్ఫలితాలు

- రైతన్నా మీకోసంలో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

చిలకలూరిపేట, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి కావూరు, లింగంగుంట్ల, కోమటినేనివారిపాలెం గ్రామాల్లో ఎంపీ పర్యటించారు. భూసార పరీక్ష కార్డులను రైతులకు పంపిణీ చేశారు. కావూరులో రూ.7 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్లకు, కోమటినేనివారిపాలెంలో రూ.32 లక్షలతో పంచాయతీ భవనం నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లిఫ్టుల ఆధునికీకరణ చేపడతామన్నారు. వాగుల్లో పూడికతీత చేపడితే సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా పోతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, టీడీపీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వీరారెడ్డి, కొమరవల్లిపాడు సొసైటీ చైర్మన్ కోడె హనుమంతరావు, గట్టినేని విజయ్‌సాయి, కేతినేని సతీష్, తుబాటి కిశోర్, రెడ్డయ్య, బొప్పూడి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉండాలి..

వ్యవసాయ ఉత్పత్తులపై లాభాలు అర్జిస్తున్న ఐటీసీ సంస్థ రైతులకు అన్ని విధాలా అండగా ఉండాలని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. ఘన, ద్రవ వ్యర్థాల సేకరణ, ప్లాంట్ నిర్వహణపై పంచాయతీ, సచివాలయాల సిబ్బంది కోసం ఐటీసీ, ఆసిస్ట్ సంస్థ ఆధ్వర్యంలో చిలకలూరిపేటలో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం ఎంపీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు వ్యర్థాల నిర్వహణను బాధ్యతగా భావించాలన్నారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడు తూ ఐటీసీ సహా కార్పొరేట్ కంపెనీలు పీ4లో భాగస్వాములైతే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో అసిస్ట్ సంస్థ నిర్వాహకులు జాస్తి రంగారావు, జాస్తి కిన్ను, కోఆర్డినేటర్లు జీపీ రత్నకుమార్, సీహెచ్ శ్రీనివాస్, వెంకయ్య, ఐటీసీ ఎంఎస్కే ప్రాజెక్ట్ ఆఫీసర్ విశాల పాల్గొన్నారు.



భూసార పరీక్ష కార్డులు పంపిణీ చేస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

'పెథాలజీ' స్టేట్ టాపర్‌గా డాక్టర్ సాయిశ్రావ్య


డాక్టర్ వేమూరి కీర్తి


శ్రావ్యను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ సుందరాచారి

గుంటూరు మెడికల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ ఎన్‌టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ప్రకటిం చిన పోస్టు గ్రాడ్యుయేషన్ పరీక్షల్లో గుంటూరు విద్యార్థులు ప్రథమ స్థానా లు సాధించారు. పెథాలజీ విభాగంలో గుంటూరు వైద్య కళాశాల విద్యార్థిని డాక్టర్ వి.సాయి శ్రావ్య యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సందరాచారి, పెథాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ డి.శ్రీధర్, విద్యార్థినిని సత్కరించారు.

కమ్యూనిటీ మెడిసిన్‌లో డాక్టర్ కీర్తి

సామాజిక వైద్య విభాగం (కమ్యూనిటీ మెడిసిన్)లో కాటూరి వైద్య కళాశాల విద్యార్థిని డాక్టర్ వేమూరి కీర్తి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఎస్పీఎం పీజీ పరీక్షల్లో మొత్తం 800 మార్కులకు గాను ఆమె 594 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటూరి సుబ్బారావు, డైరెక్టర్ డాక్టర్ స్వైరారావు, డీన్ డాక్టర్ సీహెచ్.మోహనరావు, ప్రిన్సిపల్ డాక్టర్ జి.చైతన్య, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ డి.ఫణీంద్ర డాక్టర్ వేమూరి కీర్తిని అభినందించారు.

విధులకు హాజరు కాలేం

● డీఎంహెచ్‌వోకు వినతిపత్రం అందజేసిన ఏఎన్‌ఎంలు


డీఎంహెచ్‌వోకు వచ్చిన ఏఎన్ఎంలు, ఏపీ ఎన్‌జీవో సంఘ సభ్యులు

గుంటూరు (తూర్పు), నవంబరు 26(ఆంధ్రజ్యోతి): పని ఒత్తిడి కారణంగా.. గత్యంతరం లేక గురువారం నుంచి వైద్య, ఆరోగ్య శాఖకు సంబంధించిన విధులకు హాజరుకాలేమని ఏఎన్‌ఎంలు స్పష్టం చేశారు. దీనికి సంబంధించి బుధవారం రాత్రి ఏపీ ఎన్‌జీవో సంఘ సభ్యులతో కలిసి డీఎంహెచ్‌వో విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సర్వేలు తమతోనే నిర్వహిస్తున్నారని విన్నవించుకున్నారు. సర్వేలలో జరిగే సాంకేతిక లోపాలకు తమను కారణంగా చూపి వేధిస్తున్నారని వాపోయారు. జీతాల్లో కోత పెడతామని, సర్వీస్‌లలో ఇబ్బందులకు గురిచేస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏఎన్‌ఎంలకు కేవలం వైద్య ఆరోగ్యశాఖ విధులకు పరిమితం చేసే వరకు వారు వైద్య, ఆరోగ్య శాఖకు సంబంధించిన విధులకు హాజరు కారన్నారు. ఇతర విధులను మాత్రమే నిర్వహిస్తారని తెలిపారు. ఏఎన్‌ఎంలకు ఇతర విధులు అప్పజెప్పరాదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికి వాటి అమలులో విఫలమవుతున్నారన్నారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఏపీ ఎన్‌జీవో సంఘం వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా కార్యదర్శి ఆరాధ్యుల శ్యాంసుందర్ శ్రీనివాస్, షేక్ నాగూర్ షరీఫ్, ఎస్పీఎస్ సూరి, కల్యాణ్‌కుమార్, శ్రీధర్ రెడ్డి, కృష్ణ కిషోర్, అబ్దుల్ కరీం, శేషగిరిరాజు పాల్గొన్నారు.

నాగార్జున సాగర్ నీటిమట్టం..

విజయపురిసౌత్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ జలాశయం నీటిమట్టం బుధవారం నాటికి 582.20 అడుగులు ఉంది. ఇది 289.36 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9,500, ఎడమ కాలువ ద్వారా 4,160, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 20,056 , ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800, మొత్తం ఔట్‌ఫ్లో 35,516 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జు న సాగర్‌కు ఇన్‌ఫ్లో 35,516 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

రీ-సర్వే సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి సమావేశం

● బయ్యవరంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

క్రోసూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో పెదకూరపాడు నియోజకవర్గంలో అధికారులు అసంబద్ధంగా భూముల రీ-సర్వే నిర్వహించారని, త్వరలో రెవెన్యూ మంత్రి, కలెక్టర్ ఇతర రెవెన్యూ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. బుధవారం మూడవ రోజు క్రోసూరు మండలం బయ్యవరం గ్రామంలో వంద రోజులు వంద గ్రామాలు - ప్రజల వద్దకు బాష్యం ప్రవీణ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున ఆయనకు సమస్యలను విన్నవించారు. ఇందులో ఎక్కువ భాగం రెవెన్యూ సమస్యలే ఉన్నాయని, అధికారులు తీరు మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా భూములకు సంబంధించిన సమస్యలు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. తమ గ్రామంలో అధికారుల పనితీరు సక్రమంగా లేదని ప్రజలు ఎమ్మెల్యేకు చెప్పారు. ఈ క్రమంలో సచివాలయ, పంచాయతీ అధికారులతోను మాట్లాడిన ఎమ్మెల్యే అనునిత్యం ప్రజలతో మమేకమై.. వారికి అందుబాటులో ఉండాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొంత మంది అధికారులు విధులకు హాజరుకాక పోవడంపై ఆయన విస్మయం వ్యక్తం


ప్రజల సమస్యలను సావధానంగా వింటున్న ఎమ్మెల్యే ప్రవీణ్

చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని సమస్యలు సావధానంగా విన్న ఎమ్మెల్యే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జడ్పీ హైస్కూల్‌ను సందర్శించి అదనపు గదులు పూర్తి చేయటానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు మొగల్ జాన్, తహసీల్దార్ వీవీ నాగరాజు, డిప్యూటీ తహసీల్దారు శ్రీనివాసరావు, ఇన్‌చార్జ్ ఎంపీడీవో జి.శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు శివన్నారాయణ, మార్కెట్ యార్డు డైరెక్టర్ మండడి నారాయణ, మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ నాగేశ్వరరావు తదితరులున్నారు.

ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో ఎదగాలి

● విద్యార్థులకు సైకిళ్ల పంపిణీలో ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలతో చదువుకోవాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్‌లో బుధవారం వసుదైక కుటుంబం (వీకే) ఫౌండేషన్ ద్వారా పది పాఠశాలల బాలికలకు సుమారు రూ.25 లక్షల విలువ చేసే సైకిళ్లను అందజేశారు. తల్లిదండ్రుల్లో ఎవరో ఒకర్ని కోల్పోయిన విద్యార్థులకు ఫౌండేషన్ తమ వంతు సాయం అందించడం అభినందనీయమన్నారు. బ్రహ్మనాయుడు ఆచరించిన వసుదైక కుటుంబం అంటే చాపకూడు సిద్ధాంతమని.. 2014-19 మధ్య కాలంలో తాను కూడా నియోజకవర్గంలో పార్టీలకు, కులమతాలకు అతీతంగా అందరికీ వసుదైక కుటుంబం పేరుతో షష్టిపూర్తి, సీమంతాలు, పసుపు కుంకుమ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. బీఆర్ అంబేద్కర్ కష్టపడి చదువుకొని రాజ్యాంగ నిర్మాతగా ఎదిగారన్నారు. ఆయన రచించిన రాజ్యాంగమే నేడు దేశంలో అమలవుతుందన్నారు. ప్రతి విద్యార్థికి 10వ తరగతి తొలి పునాది అని, ప్రతి ఒక్కరూ ఉన్నత శ్రేణిలో రాణించాలన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యావ్యవస్థలో సీఎం చంద్రబాబు, ఉప


విద్యార్థినికి సైకిల్ అందజేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ మార్పులు తీసుకొచ్చారన్నారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులకు ట్రైసైకిళ్లను ఎమ్మెల్యే అందజేశారు. తొలుత తెలుగుతల్లి, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి తల్లిదండ్రులు రేళ్ల జానకిరామయ్య, సామ్రాజ్యం, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం చల్లగుండ్ల శంకరనారాయణ, వడ్డవల్లి సర్వేశ్వరరావు, కనిగిరి శ్రీను, తురకా వీరస్వామి, పాండురంగ శ్రీను, ఎల్‌వీఆర్, అంబటి హనుమంతరావు, విజయసారథి తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీ అధ్యాపకులకు క్యాస్ ఇంటర్వ్యూలు నిర్వహించాలి

● ఉన్నత విద్యా మండలి కార్యదర్శికి వినతి

ఏఎన్‌యూ, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ఏపీలోని విశ్వ విద్యాలయాల్లో పనిచేస్తున్న అధ్యాపకులకు యూజీసీ-2018 నిబంధనల ప్రకారం కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్(క్యాస్) ఇంటర్వ్యూలను తక్షణమే నిర్వహించాలంటూ ఏపీ విశ్వవిద్యాలయాల అధ్యాపక సంఘం ప్రతినిధులు ఆచార్య జాలాది రవి, ఆచార్య బ్రహ్మాజీరావు, ఆచార్య రవికుమార్ బుధవారం ఏపీ ఉన్నత విద్యామండలి కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఇంటర్వ్యూలు ఆలస్యం కావడం వల్ల వందలాది అధ్యాపకులు తమ పదోన్నతులు, సీనియారిటీతో పాటు ఆర్థిక ప్రయోజనాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నంబరు 535 ప్రకారం పదోన్నతి తేదీ నుంచే మానిటరీ బెనిఫిట్స్ ఇవ్వాలని ఉన్నప్పటికీ, ఉన్నత విద్యామం డలి జారీ చేసిన లేఖలు అందుకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. జీవో అసలు ఉద్దేశాన్ని పునరుద్ధరి ంచే ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం సీపీ ఎస్ కింద యజమాని


కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న అధ్యాపక సంఘం ప్రతినిధులు

విరాళాన్ని 10 నుంచి 14 శాతానికి పెంచింద ని, ఈంతో బ్లాక్ గ్రాంట్ పెంపు అత్యవసర మన్నారు. తమ డిమాండ్లను పరిగణలోకి తీసు కొని తక్షణమే వర్సిటీలకు తగి న సూచనలు చేయాలన్నారు.

మద్దతు ధర పెంచాలి

(5వ పేజీ తరువాయి)

డ్రైవాన్ స్ప్రేయర్ల పథకాన్ని పునరుద్ధరి ంచాలని కోరుతున్నారు. మండల యూనిట్ గా రాయితీపై డ్రోన్ల పంపిణీ మొక్కుబడిగా ఉందని, దీనిని పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందులో రాజకీయ జోక్యం ఉండకూడదని రైతులు స్పష్టం చేస్తున్నారు.

శనగ రాయితీని పెంచాలి

చిలకలూరిపేట నియోజకవర్గంలో ప్రధా నంగా శనగ విత్తనం రాయితీపై పంపిణీ చేయాలని రైతులు కోరారు. రాయితీని 25 నుంచి 50 శాతానికి పెంచాలని కోరుతు న్నారు. రాయితీపై ట్రాక్టర్లు పంపిణీ చేయా లన్న డిమాండ్‌నూ రైతులు వినిపిస్తు న్నారు. వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా పనిముట్లు పంపిణీని పెంచాలంటున్నారు. సీసీఐ తేమ పేరుతో ఇబ్బందుల కు గురిచేస్తోందని రైతులు వాపోతున్నారు.

బ్యాంకు రుణాలు ప్రధాన సమస్య

రైతులు ప్రధానంగా బ్యాంకు రుణాల సమస్యలను ప్రస్తావిస్తున్నారు. భూముల రీ సర్వే జరిగిన చోట్ల బ్యాంకు రుణాలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెబుతు న్నారు. భూముల రికార్డులు సక్రమంగా లేకపోవడం, కొలతల్లో తేడాలు, పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేయకపోవడం వల్ల బ్యాంకుల్లో రుణాలు లభించడం లేదని వారు అధికారులు తెలియజేస్తు న్నారు. రెవెన్యూ సదస్సులో అర్జీలు ఇచ్చినా సమస్యలు పరిష్కారం కాలేదని వాపోతు న్నారు. పట్టాదారు పాసు పుస్తకం, అడం గళ్ల కాపీల బదులు డాక్యుమెంట్లు తీసుకొని రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. బ్యాంకు రుణాలు లభించక ఇతరుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నట్లు చెబుతున్నా రు. రైతులు కోరుతున్న అంశాలను ఎప్పటికప్పుడు ఏపీ ఏఐఎంఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు.

పంటల సాగులో పంచ సూత్రాలపై వారికి అవగాహన కల్పి స్తున్నారు. ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని ప్రజాప్రతిని ధులు వారి చైతన్య పరుస్తున్నారు. రైతన్న.. మీకోసం కార్యక్రమం రైతులకు, ప్రభుత్వానికి వారధిగా నిలువనుంది. క్షేత్ర స్థాయి రైతుల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి దోహదపడనుంది.

విద్యుత్ ఈఈ శ్రీనివాసబాబుకు పదోన్నతి

గుంటూరు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): గుంటూరు టౌన్-1 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) తిరుమలశెట్టి శ్రీనివాసబాబు సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ)గా పదో న్నతి పొందారు. ఈ మేరకు పదోన్నతి కల్పిస్తూ ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి బుధ వారం ఉత్తర్వులు జారీ చేశారు. సీపీడీసీఎల్ పరిధిలో పలువురు అధికారులకు పదోన్నతులు కల్పించారు. ఇందులో భాగంగానే విజయవాడలో ఈఈగా వ్యవహరిస్తోన్న జి.కమలకుమారి, గుంటూరు టౌన్-1 డివిజన్ ఆపరేషన్ ఈఈ శ్రీనివాసబాబుతో పాటు పలువురు అధికారులకు పదోన్నతులు కల్పించారు.


ఈఈ శ్రీనివాసబాబు

కాగా, విద్యుత్ శాఖలో ఏఈగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసబాబు గతంలో గుంటూరులో డిప్యూటీ ఈఈగా వ్యవహరించారు. అనంతరం నరసరావు పేట డివిజన్ ఈఈగా, గుంటూరు టౌన్-1 డివిజన్ ఆపరేషన్ ఈఈగా సుదీర్ఘకాలం పనిచేశారు. తుఫాన్‌ల వంటి అత్యవసర పరస్థితుల్లో సమర్థంగా పనిచేసిన అనుభవం ఆయనకుంది. దాంతో పలువురు ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. శ్రీనివాసబాబుకు పలువురు అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు. కాగా, ఎస్ఈగా పోస్టింగ్ ఎక్కడనేది త్వరలోనే ఆదేశాలు రానున్నాయి.

నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి


కలెక్టరేట్ నిరసనలో పాల్గొన్న కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు

గుంటూరు(తూర్పు), నవంబరు 26(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ల నోటిఫికేషన్ తక్షణమే ఉపసంహరించుకోవాలని కార్మిక, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని, పంటలకు మద్దతు ధర కల్పించాలని, కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులను సంప్రదించకుండా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలన్నారు. పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేస్తానని ఇచ్చిన హామీ ఐదేళ్లు గడిచినా నేటి వరకు అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో కేవైసీ పేరుతో తొలగించిన 26 లక్షల కార్మికులను తక్షణం పునరుద్ధరించి, ఏడాది 200 రోజులు పని కల్పించి, ప్రతి రోజు వేతనం రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. పని గంటల పెంపు, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వంటి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు. సీఐటీయూ, ఏఐటీయూసీ అధ్యక్షులు లక్ష్మణరావు, అకిటి అరుణ్‌కుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో దండా లక్ష్మీనారాయణ, మేడా హనుమంతరావు, కేవీవీ ప్రసాదు, అబ్దుల్ సలీం, జె.కిషోర్ బాబు, జి. రమణ తదితరులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	117, 124, 136
చికెన్ విత్ స్కిన్(కిలో)	222.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	232.00

38,579 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 40,236 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 38,579 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 10,972 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	11000	13500
334	10000	17500	**ఏసీ కామన్ వెరైటీ**		
నెంబరు. 5	11000	15500	334	11500	17400
273	---	----	నెంబరు. 5	10500	16000
341	10500	17300	273	---	----
4884	---	----	341	11500	17600
సూపర్ 10	---	---	4884	12000	14200
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	10000	15800	తేజ	10500	15300
షార్క్-1	---	----	బ్యాడిగి	11000	17800
బ్యాడిగి	10500	17700	దేవనూరు డీలక్స్	10500	16500
దేవనూరు డీలక్స్	11000	17000	తాలుకాయలు	5000	8200

రేపల్లెలో మెగా జాబ్ మేళా రేపు

చెరుకుపల్లి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రేపల్లెలోని ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ షేక్ మహబూబ్ సుబాని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి జరగనున్న మేళాలో 17 బహుళజాతి కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. సుమారు 800 ఉద్యోగ అవకాశాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. టెన్త్ నుంచి పీజీ వరకు విద్యార్హతలు కలిగిన 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన యువత హాజరు కావాలని తెలిపారు. అభ్యర్థులు ముందుగా నైపుణ్యం.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 90323 84374, 96406 95229 నంబర్లకు సంప్రదించాలన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

తెనాలి క్రైం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : కొలకలూరు రైల్వేస్టేషన్ వద్ద రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడని బుధవారం జీఆర్పీ ఎస్ఐ జి.వెంకటాద్రి తెలిపారు. మంగళవారం సాయంత్రం గుర్తుతెలియని మృతదేహం పడి ఉందన్న సమాచారంతో పరిశీలించినట్లు చెప్పారు. సుమారు 50 ఏళ్ల వయస్సు గల మృతుని శరీర భాగాలు తునాతునకలై 2వ నంబరు ట్రాక్‌పై పడి ఉన్నాయని వెల్లడించారు. వ్యక్తిగత ఆధారాలు లభించకపోడంతో.. కేసు నమోదు చేసి మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించినట్లు చెప్పారు.

కాల్వలో కొట్టుకొచ్చిన వృద్ధురాలి శవం

తెనాలి క్రైం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : నిజాంపట్నం కాల్వలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ వారధికి దిగువున బుధవారం వృద్ధురాలి శవం నీటిపై తేలియాడుతుండగా స్థానికులు గుర్తించారు. త్రీ టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ ప్రకాశరావు తెలిపిన వివరాల మేరకు సుమారు 60 ఏళ్లు కలిగిన వృద్ధురాలు మృతదేహం కాల్వ ఎగువ ప్రాంతం నుంచి కొట్టుకు వచ్చి ఇక్కడి వంతెన పక్కనే ఉన్న తూటికాడలో చిక్కుకుందన్నారు. వృద్ధురాలి వివరాలు తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసి.. మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

సవాళ్లను స్వీకరించి..ఉన్నతస్థాయికి ఎదగాలి

● కేఏజేఎస్ఎస్ అధ్యక్షుడు మల్లెల హరేంద్రనాథ్ చౌదరి


విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేస్తున్న మేనేజర్లు శరత్ బాబు, రత్నమణిపాల్, కమ్మజన సేవా సమితి సభ్యులు

గుంటూరు (తూ ర్పు), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జీవితం లో ఎదురయ్యే సవాళ్ల ను స్వీకరించి జీవితం లో ఉన్నత స్థాయికి ఎదగాలని కమ్మ జన సేవా సమితి అధ్యక్షుడు మల్లెల హరేంద్రనాథ్ చౌదరి అన్నారు. స్థానిక కుందుల రోడ్డులోని కమ్మ బాలికల వసతి గృహంలో బుధవారం ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సమితి తరుపున ఉచితంగా ల్యాప్‌టాప్ టేబుళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువు తరువాతే అసలు జీవితం ప్రారంభమవుతుందని, సాటి వారికి, వసతి గృహానికి సాయం అందించేలా ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యక్షుడు మాదల రత్నగిరిబాబు మాట్లాడుతూ క్రమశిక్షణ, జీవిత విలువలను అలవరుచుకోవాలని సూచించారు. నాబార్డు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్లు జి.శరత్ బాబు, ఐ.రత్నమణిపాల్ లక్ష్య సాధనకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. దాత చల్లా రాజేంద్ర ప్రసాదు జూమ్ సమావేశం ద్వారా విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం 300 మంది విద్యార్థులకు టేబుళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కన్నెగంటి బుచ్చయ్య, కోశాధికారి కావూరి రవిచంద్ర, సంయుక్త కార్యదర్శి ఘంటా పున్నారావు, వంకాయలపాటి బలరామకృష్ణయ్య, సభ్యులు వడ్లమూడి శివరామకృష్ణయ్య, పట్టాభి సీతారామయ్య, పెద్ది సాంబశివరావు, కట్టా శివాజీ తదితరులు పాల్గొన్నారు.

భార్య ఆత్మహత్య కేసులో భర్తకు జీవిత ఖైదు

గుంటూరు లీగల్, నవంబరు 26(ఆద్రజ్యోతి): వేధింపులతో భార్య ఆత్మహత్యకు కారకుడైన భర్తకు జీవిత ఖైదు, జరిమానా విధిస్తూ గుంటూరు ఒకటవ అదనపు జిల్లా జడ్జి వీఏఎల్ సత్యవతి బుధవారం తీర్పునిచ్చారు. మేడికొండూరు మండలం సిరిపురం గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి 2015లో పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. తన మరణ వాంగ్మూలంలో తన భర్త హరికృష్ణ పెడుతున్న శారీరక మానసిక వేధింపులు తాళలేక ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు పేర్కొంది. పోలీసులు హరికృష్ణతో పాటు అతని తల్లి సామ్రాజ్యం, సోదరి సాంబమ్మలపై కూడా కేసు నమోదు చేశారు. అప్పటి గుంటూరు సౌత్ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీనివాసరావు కేసు దర్యాప్తు జరిపి.. కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఆదిలక్ష్మి మరణ వాంగ్మూలంతో పాటు పోలీసులు ప్రవేశపెట్టిన సాక్షాలను పరిగణలోకి తీసుకున్న న్యాయమూర్తి హరికృష్ణకు జీవిత ఖైదు, రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

గుంటూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న పల్నాడు జిల్లా ఈపూరు మండలం ఊడిచర్ల గ్రామానికి చెందిన బాలీబాయి అనే మహిళ బుధవారం మృతి చెందింది. బొల్లాపల్లి మండలం గండిగనుల గ్రామానికి చెంది వాంకడావత్ హనుమాన్ నాయక్ అత్త బాలీబాయి, ఆమె తోడికోడలు సీతబాయితో కలిసి ముగ్గురూ ద్విచక్ర వాహనంపై కోర్టు పని నిమిత్తం ఈ నెల 25న గుంటూరు వస్తున్నారు. నల్లపాడు సమీపంలో వీరిని ఓ కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడిన బాలీబాయిని జీజీహెచ్‌లో చేర్పించారు. నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు.

పులిచింతలలో 43.06 టీఎంసీల నిల్వ

అచ్చంపేట, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో బుధవారం 43.06 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 2400 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు చేరుతోంది. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా 1,600, లీకుల ద్వారా నాలుగు వందలు, మొత్తం రెండు వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నారు.

వ్యవసాయ కళాశాలలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం


ప్రతిజ్ఞ చేయిస్తున్న ఇన్‌చార్జి అసోసియేట్ డీన్

బాపట్లరూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ కళాశాలలో బుధవారం రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకలలో కళాశాల ఇన్‌చార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ ఎస్.ఆర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజలకు దేశ రాజ్యాంగం గురించి అవగాహన కలగించడానికి ప్రతి సంవత్సరం నవంబరు 26న సంవిధాన్ దివాస్ పేరిట రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారత రాజ్యాంగ విలువలకు మరింత శక్తిని చేకూర్చటానికి ఈ సందర్భాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.సంధ్యారాణి, డాక్టర్ ఎం.రమాదేవి, డాక్టర్ బి.రవీంద్రారెడ్డి, డాక్టర్ జి.విజయ్‌కుమార్, డాక్టర్ షేక్.అబ్దుల్ సలాం, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

తిరునాళ్లపై నేడు సమీక్ష

గురజాలటౌన్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఉన్న శ్రీపాతపాటేశ్వరి అమ్మవారి 427వ తిరునాళ్లను డిసెంబర్ 4వ తేదీన నిర్వహించనున్న దృష్ట్యా గురువారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో తిరునాళ్ల ఏర్పాట్లపై ఆర్డీవో మురళీకృష్ణ మండల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. ఈనెల 30 నుంచి బియ్యం కొలత, డిసెంబరు 1, 2 తేదీల్లో గ్రామోత్సవం, 3న అమ్మవారి బియ్యం విడుపు కొలత, 4న అమ్మవారికి పొంగళ్ల సమర్పణ, 5వ తేదీన అమ్మవారి వసంతోత్సవం నిర్వహించనున్నారు.

మహాసభను జయప్రదం చేయండి

దుర్గి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రైతులకు న్యాయం జరగాలని అఖిల భారత రైతు సమాఖ్య ఆధ్వర్యాన ఈనెల 29, 30 తేదీల్లో గుంటూరులోని లింగాయపాలెంలో జరిగే రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి మాచవరపు నాగేశ్వరరావు కోరారు. బుధవారం ఆయన దుర్గి మండలంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మాచర్ల చిన రామయ్య, సహాయ కార్యదర్శి యలకపాటి ఆనందరావు, నాగేండ్ల యేసు, పేరుపోగు సాగర్ పాల్గొన్నారు.

నేడు మాచర్ల ఇన్నర్ బైపాస్ రోడ్డుకు భూమిపూజ

మాచర్ల రూరల్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మాచర్ల ఇన్నర్ బైపాస్ రోడ్డు పనులకు గురువారం మాచర్ల పట్టణ శివారులోని రాయవరం జంక్షన్‌లో భూమిపూజ నిర్వహించనున్నారు. కార్యక్రమానికి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి హాజరు కానున్నారు.

ధ్యానం ద్వారా జ్ఞానం

పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల ఆధ్వర్యాన పిరమిడల్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆఫ్ మూమెంట్స్ ఆధ్వర్యాన ధ్యానం ద్వారా జ్ఞానం పొందుట అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ధ్యానం ద్వారా మానసిక ఉల్లాసం, పరిపూర్ణ జ్ఞానం పెంపొందించుకోవచ్చని సొసైటీ సీనియర్ ట్రైనర్ జె.సతీష్‌బాబు, కేపీ సిద్ధంరాజు అన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ 3150 డిసీజెస్ ప్రివెన్షన్ చైర్మన్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య, ప్రిన్సిపాల్ కవిత, రోటరీ అధ్యక్షుడు తుమ్మల సత్యప్రసాద్, పఠాన్ నాగూర్‌వలి, ఆవుల వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి ఆచూకీ లభ్యం

మండలంలోని కంభంపాడు కుడి కాలువ వద్ద బుధవారం లభ్యమైన మృతురాలి ఆచూకీ లభ్యమైంది. మృతురాలు రెంటచింతల గ్రామానికి చెందిన దేవరకొండ అచ్చమ్మగా గుర్తించారు. బుధవారం ఉదయం ఆసుపత్రికి వెళ్లి వస్తానని ఇంటి నుంచి అచ్చమ్మ బయటకు వచ్చినట్లు ఆమె కుమారుడు చిన్నయ్య చెప్పారు. మాచర్ల ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం ఆమె కుటుంబసభ్యులకు మాచర్ల రూరల్ పోలీసులు అప్పగించారు.

మహిళలపై అత్యాచారాలను అరికట్టాలి

బెల్లంకొండ, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మహిళలపై అత్యాచారాలను అరికట్టాలని ఎస్ఐ ప్రవీణ్ పేర్కొన్నారు. శనివారం బెల్లంకొండ జడ్పీ పాఠశాలలో మిస్సెల్స్ ఎడ్యుకేషన్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళలపై ఒత్తిళ్ళు, అత్యాచారాల గురించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి యూత్ ఆర్గనైజేషన్ వైస్ ప్రెసిడెంట్ షేక్ గౌసేసందాని అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వేంకటేశ్వరుని శంఖుచక్రాలకు శంకుస్థాపన

క్రోసూరు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెరికపాడులో వేంకటేశ్వరస్వామి శంఖుచక్రాలు, తిరునామం నిర్మాణాలకు బుధవారం శంకుస్థాపన జరిగింది. వేదపండితుల మంత్రోచ్ఛరణలతో శంకుస్థాపన చేశారు. వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. సర్పంచ్ ఊడల శ్రీధర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

జిల్లా స్థాయి మాక్ అసెంబ్లీ స్పీకర్‌గా మోడల్ స్కూల్ విద్యార్థిని

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లో నిర్వహించిన మాక్ అసెంబ్లీ స్పీకర్‌గా క్రోసూరు ప్రభుత్వ మోడల్ స్కూల్ 10వ తరగతి విద్యార్థిని సాదం ప్రభావతి వ్యవహరించినట్లు ప్రిన్సిపల్ మేరీ సూజన్ తెలిపారు. ప్రభావతికి జేసీ సూరజ్ ఘనోరే ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

రిజిస్ట్రేషన్ నమోదు చేయాలి

సత్తెనపల్లి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వ్యాపారస్తులు వృత్తిపన్ను చెల్లింపుదారులు ప్రతినెల చెల్లించే పన్ను పూర్తి వివరాలు నమోదు చేయాలని జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ ఆర్ శ్రీదేవి, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ కే సుజాతలు బుధవారం విలేకరులకు తెలిపారు. ఆధార్, పాన్, బ్యాంక్ వివరాలు, ఈ ఫార్మ్ రిజిస్ట్రేషన్ నమోదుచేయాలన్నారు.

సుబ్రహ్మణ్యస్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

దాచేపల్లి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): పల్నాటి నాయకురాలు నాయకురాలు నాగమ్మచే నిర్మించబడి జీర్ణమైన సుబ్రహ్మణ్యస్వామి ఆలయం పునర్నిర్మాణానికి బుధవారం గ్రామసర్పంచ్ జంగా సురేష్‌చే భూమిపూజ నిర్వహించారు. దాచేపల్లి మండలం గామాలపాడులో శ్రీచెన్నమల్లిఖార్జునస్వామి దేవాలయం పక్కన శ్రీగణపతిస్వామి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామివార్ల ఉప ఆలయాలకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో పిడుగురాళ్ళ జెడ్పీటీసీ జంగా వెంకటకోటయ్య, కౌన్సిలర్ షరీఫ్, బెహరా వెంకట శ్రీనివాసరావు, గద్దల వేదమణి, రామారావు ఉన్నారు.

టీడీపీ నేత జంగిలి వెంకటేశ్వర్లు మృతి

టీడీపీ నాయకుడు జంగిలి వెంకటేశ్వర్లు బుధవారం చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు గ్రామానికి చేరుకొని కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. పార్టీ నాయకులు, కూటమినేతలు పాల్గొన్నారు.

పంజాబ్ అండ్ సింధు బ్యాంక్ ప్రారంభం

పిడుగురాళ్ల, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణపల్లిలో నూతనంగా పంజాబ్ అండ్ సింధు బ్యాంక్ శాఖను బుధవారం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ దండా రామకృష్ణారెడ్డి, చీఫ్ మేనేజర్ రాజేష్‌కుమార్, సీనియర్ మేనేజర్ గుడాడ, బ్యాంక్ మేనేజర్ గుండాల యశోద, గండికోట వెంకటేశ్వర్లు, మామిళ్ల అనిల్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

చిరు ధాన్యాలను పండించాలి

రైతులకు ఎమ్మెల్యే యరపతినేని పిలుపు



దాచేపల్లి: సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యరపతినేని

దాచేపల్లి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): చిరు ధాన్యాలను పండించాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రైతులకు సూచించారు. బుధవారం దాచేపల్లి నగర పంచాయతీ నడికూడి గ్రామ సచివాలయంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. సభాధ్యక్షులుగా నర్రా పుల్లయ్య వ్యవహరించారు. రైతులు పంటమార్పిడి విధానాన్ని అవలంబించాలని ఎమ్మెల్యే అన్నారు. ఆరోగ్యానికి మేలుచేసే మిల్లెట్స్ పంటలకు మార్కెట్‌లో డిమాండ్ ఉందని వివరించారు. రైతులను లాభాల బాటలో నడిపించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులు నూతన వ్యవసాయపద్ధతులు అవలంబించాలని, సేంద్రియ ఎరువుల వాడకంతో తక్కువ పెట్టుబడి, ఎక్కువ దిగుబడి లభిస్తుందన్నారు. సూపర్-6 పథకాలు విజయవంతంగా అమలుచేశామన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసినవారికి గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో తంగెళ్ళ శ్రీనివాసరావు, బెల్లంకొండ భారతీ బద్రి, వేముల తిరుమలకుమార్, పగడాల భాస్కరరావు, మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి నారాయణ, పట్టణ అధ్యక్షుడు షేక్ అహమ్మద, సొసైటీ నారాయణ, నర్రా పుల్లయ్య, మునగ నిమ్మయ్య, అక్కినపల్లి బాలయ్య, ఐనాల శ్రీరాములు, కూరాకుల నాగేశ్వరరావు, బుర్రి సురేష్, ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు, కమిషనర్ వెంకటేశ్వర్లు, డీటీ బ్రహ్మయ్య, వలి, మిత్ర ఉన్నారు.

రాజ్యాంగమే అన్ని వర్గాలకు రక్షణ

పిడుగురాళ్ల: రాజ్యాంగం అన్నివర్గాలకు రక్షణగా వుందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దళితనేతలు మందా డేవిడ్, దేగల అబ్రహాం, పిల్లి చెన్నారావు, అగస్టీన్, రత్నం పాల్గొన్నారు. బ్రాహ్మణపల్లి జడ్పీపాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో నాగచంద్రకుమారి, డిప్యూటీ ఎంపీడీవో సుబ్బారావు, హెచ్ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో శాసనసభలో జరుగుతున్న ముఖాముఖి కార్యక్రమం తిలకించారు.

భక్తి మార్గమే ప్రతిఒక్కరికి మేలు

ప్రతివ్యక్తి రోజూ కొంత సమయం దైవప్రార్థనకు కేటాయించాలని ఎమ్మెల్యే యరపతినేని తెలిపారు. స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి శ్రీ చక్ర మేరువు స్థాపన మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. డిసెంబరు 20న పిడుగురాళ్లలో వేంకటేశ్వరుని కల్యాణం జరుగనున్నదని తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు యేలూరి చంద్రశేఖరరావు, కనిగిరి శ్రీను, కొత్త రఘురామయ్య, పాండురంగ శ్రీను, కె.శంకరరావు, వై.భాస్కరరావు, కేవీ చలపతిరావు, జి.రామారావు, జె.సుబ్రహ్మణ్యం, పి.సుబ్రహ్మణ్యం, వై.శశికుమార్, కుటుంబరావు, నాగేశ్వరరావు, పి.అంజనేయులు, ఎం.సుబ్బయ్య, కె.సుబ్బారావు, రామకృష్ణారావు పాల్గొన్నారు.



వాసవి అమ్మవారి దేవాలయంలో శ్రీచక్ర మేరువు స్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి



మాచర్ల: అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

విజయపురిసౌత్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం మాచర్ల మండలం చింతలతండాలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి రైతులకు కరపత్రాలు అందించి అవగాహన కల్పించారు. అనంతరం జింకు సల్ఫేట్ బస్తాలను రైతులకు పంపిణీచేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

విజయపురిసౌత్‌లోని దేశవరం క్యాంపు తండాకు చెందిన రమావత్ కోట్యా ఇటీవల ఆటో ప్రమాదంలో తీవ్రగాయాలపాలయ్యాడు. సర్జరీ అనంతరం సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.92 వేలు మంజూరయ్యాయి. బుధవారం ఎమ్మెల్యే కోట్యానాయక్‌కు చెక్కును అందజేశారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

మాచర్ల మండలం చింతలతండాలో శ్రీమహాలక్ష్మి అమ్మవారి విగ్రహ, కలశశిఖర ప్రతిష్ఠలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేకపూజలు చేశారు. ముందుగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకి ఆల య కమిటి సభ్యులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. విగ్రహ కలశ శిఖరప్రతిష్ఠా మ హోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం జరిపారు.

● ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ఎంతో మేలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మాచర్ల మండలం చింతలతండాలో రైతు హేమంత్ ప్రకృతి వ్యవసాయం ద్వారా కిచెన్‌గార్డెన్ చేస్తూ పలు రకాల కూరగాయలు, పండ్లను పండిస్తున్న తీరును ఎమ్మెల్యే పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధారునాయక్, అగ్రికల్చర్ ఏడీఏ జగదీష్‌రెడ్డి, విజయపురిసౌత్ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లుచౌదరి, పంగులూరి పుల్లయ్య, జూలకంటి చిరంజీవిరెడ్డి, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు ఛైలపల్లి అప్పలరాజు, మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, గుండాల శ్రీను, రమావత్ స్వామినాయక్, రాజ్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, సైదారావు, బి.వెంకటేశ్వర్లు, ఏవో పాపకుమారి, పి.రాంచంద్‌నాయక్, ఎరిపల్లి వెంకటేశ్వర్లు, ఆడెపు కోటయ్య, జి.ధనుంజయరావు, మస్తాన్ పాల్గొన్నారు.

సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

మాచర్ల, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. సామాజిక పింఛన్లు, వైసీపీ హయాంలో జరిగిన భూదందాలు, భూవివాదాలు, పట్టాదారు పాసుపుస్తకాలు, డ్రైనేజీ, రోడ్లు వంటి సమస్యలపై 50 అర్జీలు అందాయి. ఆంజనేయస్వామి దేవస్థానం మాన్యం భూమిని పరిరక్షించాల్సిన ఆర్యవైశ్యులు కోరారు. దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని రెవెన్యూ శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు.



విజయపురిసౌత్: కరపత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలి

● అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్



మాచవరంలో ప్రతిజ్ఞ చేస్తున్న తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు, డీటీ స్రవంతి తదితరులు

మాచర్ల, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ రాజ్యాంగం నిర్దేశించిన మార్గాలలో నడుచుకోవాలని మాచర్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని చక్రధర్ డిగ్రీ కళాశాలలో మండల న్యాయసేవా కమిటి ఆధ్వర్యాన నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. న్యాయవాదుల సంఘం కార్యదర్శి అనిల్‌కుమార్, కళాశాల కరస్పాండెంట్, న్యాయవాది కుర్రి సాయిమార్కొండారెడ్డి పాల్గొన్నారు. పురపాలకసంఘ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్‌సాహెబ్, కమిషనర్ వేణుబాబు, జవహర్‌లాల్‌నెహ్రూ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాచర్ల పట్టణ పోలీస్‌స్టేషన్లో సీఐ వెంకటరమణ ఆధ్వర్యాన అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞచేశారు. కార్యక్రమంలో ఎస్ఐ అనంతకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజాసంఘాల ఆధ్వర్యాన పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి జిల్లా సభ్యుడు కుక్కమూడి ప్రసాద్, పేరుపోగు జార్జి, గురజాల అప్పారావు, బొడ్డుపల్లి ఈశ్వరయ్య, ఎం.నాగేశ్వరరావు, ఎం.చెన్నకేశవులు పాల్గొన్నారు.

● దుర్గి: భారతీయుల పవిత్ర గ్రంథం రాజ్యాంగమని ఎంపీడీవో సుగుణ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని ర్వహించిన రాజ్యాంగ దినోత్సవంలో ఆమె మాట్లాడారు. గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి పులిబండ్ల వేణుగోపి ఆధ్వర్యాన రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని జరిపారు. కార్యక్రమంలో ఏవో శివప్రసాద్, ఈవోపీఆర్డీ రాజు, ఏపీఎం వెంకటరంగారెడ్డి, కోట యోహాన్ పాల్గొన్నారు.

● విజయపురిసౌత్: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని స్థానిక మాలమహానాడు అధ్యక్షుడు బొబ్బిలి చంద్రశేఖర్ ఆధ్వర్యాన విజయపురిసౌత్‌లో బుధవారం నిర్వహించారు.

● పెదకూరపాడు: రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు జరిపితే అందరికీ సమాన హక్కులు లభిస్తాయని క్రోసూరు మార్కెట్ యార్డు కమిటీ మాజీ చైర్మన్ బెల్లంకొండ రామగోపాలరావు అన్నారు. పెదకూరపాడులో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దర్శి శేషారావు, గుత్తా వెంకటేశ్వర్లు, నరసింహారావు, సంజీవరావు, మస్తాన్‌వలి పాల్గొన్నారు.



దుర్గిలో నిర్వహిస్తున్న రాజ్యాంగ దినోత్సవం



నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ మదార్‌సాహెబ్

● క్రోసూరు: భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని బుధవారం క్రోసూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శ్యామ్‌సన్ పాల్గొన్నారు.

● అమరావతి: రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలలో రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు పాఠశాలల్లో మాక్ అసెంబ్లీ, మాక్ ఓటింగ్ విధానాన్ని విద్యార్థులచే నిర్వహించి అవగాహన కల్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డానియేలు సిబ్బందితో ప్రమాణం చేయించారు. పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ ఎం హనుమంతరావు, ఎంపీడీఓ పార్వతీ, ఎంఈఓ శివబాబు, సర్పంచ్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

● సత్తెనపల్లి: రాజ్యాంగాన్ని తయారు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎలినేడి రామస్వామి అన్నారు. పట్టణంలోని టీడీపీ ప్రజావేదికలో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు చౌట శ్రీనివాసరావు, మస్తాన్‌వలి, బలిజేపల్లి సురేష్ కుమార్, బండారు నాగరాజు, కూచిపూడి కృపారావు, పీ మార్కు, చంటి, కాంతారావు, వెంకటరావు, కల్లం విజయ భాస్కర్‌రెడ్డి, నేముల ప్రకాష్, ఏకుల రాజశేఖర్, చిలకా శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. వైసీపీ సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి, వైసీపీ నాయకులు తాలూకా సెంటర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

● సత్తెనపల్లి రూరల్: మండలంలోని నందిగామలో బుధవారం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్, గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ బి.రమాదేవి, డిప్యూటీ ఎంపీడీవో సుధారాణి, సిబ్బంది, పీఎస్‌లు కుంభా వెంకటేశ్వర్లు, చిలువూరి కృష్ణ, హెచ్ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు. లక్కరాజుగార్లపాడులో ఎమ్మార్పీఎస్ గ్రామకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎస్సీకాలనీవాసులు పాల్గొన్నారు.

● మాచవరం: మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో విష్ణు చిరంజీవి, డీటీ స్రవంతి, ఈవోఆర్డీ ప్రసాదు, మండల తెలుగు యువత అధ్యక్షుడు మస్తాన్‌వలి, ఆయా గ్రామాల కూటమినాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు

● డీఎస్పీ హనుమంతరావు



సత్తెనపల్లి: మాట్లాడుతున్న డీఎస్పీ హనుమంతరావు

ముప్పాళ్ళ, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సత్తెనపల్లి డీఎస్పీ ఎం.హనుమంతరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ల పోలీసుస్టేషన్‌ను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదల ముస్లిం కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించి మారణాయుధాలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశామన్నారు. ఎనిమిది మందిని అరెస్టు చేశామన్నారు. రెండోవర్గం వాళ్ళు గ్రామం వదిలి వెళ్లారని తక్షణమే లొంగిపోవాలన్నారు. గ్రామంలో అందరూ ప్రశాంతవాతావరణంలో జీవనం సాగించాలని కోరారు. సత్తెనపల్లి రూరల్ సీఐ కిరణ్, ఎస్ఐ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

21 సెల్ ఫోన్‌ల స్వాధీనం

సత్తెనపల్లి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని అపహరణకు గురైన 21 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్టు పట్టణ డీఎస్పీ హనుమంతరావు తెలిపారు. బుధవారం పోలీసుస్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సత్తెనపల్లి సీఐ నాగమల్లేశ్వరరావు, సిబ్బంది సహకారంతో 21 ఫోన్‌లను రికవరీ చేశామన్నారు.

భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్య షష్ఠి పూజలు

● చేజర్లలో కావడి సేవ



ప్రత్యేక అలంకరణలో చేజర్లలో కుమారస్వామి

నకరికల్లు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): సుబ్రహ్మణ్య షష్ఠిని పురస్కరించుకొని చేజర్ల కపోతేశ్వరాలయానికి సమీపానే ఉత్తరంగా ఉన్న కొండపై కుమారస్వామి దేవాలయంలో బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి విశేషాభిషేకాలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. కావడి సేవతో గ్రామంలోని వీధులన్నీ భక్తులతో కిటకిట లాడాయి. ఏర్పాట్లను చుండు గోవర్దనరావు, కాసా వీరబ్రహ్మంలు పర్యవేక్షించారు. కుంకలగుంటలోని భద్రకాళి సమేత ఉత్కంఠ వీరభద్రస్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలను నిర్వహించారు. శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శాంతికల్యాణం జరిపించారు. కార్యక్రమంలో కందిమళ్ళ చంద్రశేఖరరావు దంపతులు, రాయల హనుమంతరావు దంపతులు, నల్లమోతు చిన్నారావు దంపతులు, మాలపాటి మహంకాళిరావు, కిష్టంశెట్టి చిన్నలు పాల్గొన్నారు. నకరికల్లులో వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు నిర్వహించారు.

● అమరావతి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినాన్ని పురస్కరించుకుని బాలచాముండికా సమేత అమరేశ్వరాలయంలోని రెండవ ప్రాకారంలో ఉన్న సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో బుధవారం అర్చకులు శంకరమంచి రాజశేఖర్ పూజలు నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేశారు. వందలాదిమంది భక్తులు పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు.

● పిడుగురాళ్ల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): నాగులగుడిలో సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి మహోత్సవం సందర్భంగా బుధవారం పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామివార్ల కల్యాణ మహోత్సవం జరిగింది. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు గుదె నాగసతీష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్



మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి

బెల్లంకొండ, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. బుధవారం బెల్లంకొండ పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో రాష్ట్రంలో చేసిందేమీ లేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే హామీలను నెరవేర్చటంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన ఉనికి కోసమే అనవసరంగా విమర్శలు చేస్తున్నారన్నారు. సమావేశంలో గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మస్తాన్‌షరీఫ్, టీడీపీ నాయకులు నల్లమేకల లక్ష్మీనారాయణ, రామకృష్ణ, శ్రీరామ్మూర్తి, బ్రహ్మారెడ్డి, పీఎస్‌కే రసూల్, డీలర్ సుభానీ, ఎస్ పిచ్చయ్య, వెంకటేష్, అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

పెదకూరపాడు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మండలంలోని 75 తాళ్ళూరులో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రమిస్తున్నారన్నారు. టీడీపీ మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి అర్తిమళ్ళ రమేష్, డీసీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, మల్లెల నరసయ్య, యన్నం శ్రీనివాసరెడ్డి, కొల్లి వెంకటరెడ్డి, మద్దినేని వెంకట సత్యనారాయణ, జంగాల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

నేడు కస్తలలో ప్రజల వద్దకు ప్రవీణ్

అచ్చంపేట, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని కస్తల గ్రామంలో గురువారం ఉదయం 10 గంటలకు ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే ప్రవీణ్ కార్యాలయ ప్రతినిధులు బుధవారం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6వరకు పంచాయతీ కార్యాలయం వద్ద కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలను అందుబాటులోకి తేవాలి

పిడుగురాళ్ల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణపల్లి సమీపంలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాలను సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీ శ్రీనివాసరావు, పలువురు నాయకులు బుధవారం సందర్శించారు. మెడికల్ కళాశాలను అటు పీపీపీ పద్ధతిలో కాకుండా ఇటు ప్రభుత్వం ప్రారంభించకుండా డోలాయమానంలో వుండటం వల్ల ఒక్క విద్యా సంవత్సరం కోల్పోవాల్సివచ్చిందని శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, గుంటూరు విజయకుమార్, అనుముల లక్ష్మీశ్వరరెడ్డి, గద్దె ఉమశ్రీ, తెలగపల్లి శ్రీను, బత్తుల వెంకటేశ్వర్లు, సంపతి వెంకటకృష్ణ, మద్దిరాల నాగేశ్వరరావు, భాష, తదితరులు పాల్గొన్నారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నకరికల్లు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): నరసింగపాడులోని రైతుసేవా కేంద్రంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభిస్తారని కార్యాలయ వర్గాలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రైతుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

అచ్చంపేట, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రైతుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పాటిబండ్ల బాపిరాజు అన్నారు. బుధవారం పెదపాలెంలో ఇంటింట రైతన్నసేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. గ్రామస్థాయి వ్యవసాయయంత్రాల బ్యాంకులను ప్రభుత్వం త్వరలో ఏర్పాటుచేయబోతుందన్నారు. పశువులకు బీమా సౌకర్యంతోపాటు మేలైన పశువుల ఉత్పత్తికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. రైతు కుటుంబాలను కలసి కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నెల్లూరి వెంకటయ్య, ఎన్.శ్రీనివాసరావు, నల్లమోతు హరిబాబు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి హాకీ పోటీలకు నందిగామ విద్యార్థి



జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థితో హెచ్ఎం శ్రీనివారావు, పీడీ సాంబశివరావు

సత్తెనపల్లి రూరల్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని నందిగామ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థి మోడీ మనోహర్ జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్టు హెచ్ఎం కాకరపర్తి శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో జరిగిన 69వ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో మనోహర్ ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు తరుపున ప్రాతినిధ్యం వహించాడన్నారు. పోటీల్లో రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడన్నారు. జనవరిలో రాజస్థాన్‌లో జరిగే జాతీయ స్థాయి హాకీ పోటీల్లో మనోహర్ పాల్గొంటాడని పీడీ గండు సాంబశివరావు తెలిపారు. మనోహర్‌ను హెచ్ఎం, పీడీలతో పాటు సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి, విజయ కుమార్, మంచి సంధ్యారాణి, గ్రామ పెద్దలు అభినందించారు.

జగనన్న కాలనీ ఇళ్ల పట్టాలపై విచారణకు ఆదేశం

గురజాలటౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): గురజాల జగనన్న కాలనీ ఇళ్ల పట్టాలపై విచారణకు గురజాల ఆర్డీవో మురళీకృష్ణ ఆదేశాలిచ్చారు. బుధవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'జగనన్న స్థలాల అమ్మకం' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. జగనన్న కాలనీలో ఎంతమందికి ఇళ్లు మంజూరయ్యాయనే దానిపై విచారణ చేపట్టి పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అనధికారికంగా నోఅబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇచ్చినట్లు తెలిస్తే సదరు అధికారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై గురువారం అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు ఆర్డీవో మురళీకృష్ణ తెలిపారు.

కృష్ణారెడ్డికి ఎమ్మెల్యే నివాళులు

రెంటచింతల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మాజీ సాగు నీటి సంఘ చైర్మన్ చేర్రెడ్డి కృష్ణారెడ్డి మృతి బాధాకరమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం రెంటాలలో కృష్ణారెడ్డి మృతదేహానికి ఆయన నివాళులర్పించారు. నివాళులర్పించినవారిలో శిల్పారామం చైర్మన్ చేర్రెడ్డి మంజులారెడ్డి, పేరం సర్వారెడ్డి, వెన్నా కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ యరపతినేని మట్టయ్య, డీసీ చైర్మన్ నరశింహారావు తదితరులున్నారు.

శ్రీనివాసరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్

బెల్లంకొండ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి సోదరుడైన శ్రీనివాసరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాగిరెడ్డిపాలెంలో శ్రీనివాసరెడ్డి గుండెపోటుతో మృతి చెందటంతో ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతాపం ప్రకటించిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు అక్కల వెంకట రామిరెడ్డి, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మస్తాన్‌షరీఫ్, వెన్నా సీతారామిరెడ్డి, వెన్నా వెంకటరెడ్డి, తిప్పిరెడ్డి కిచ్చారెడ్డి, ఓర్సు ఆనంద్, ఆసుల జగన్, భూక్యా శ్రీనివాసనాయక్, మేళం శ్రీరామ్మూర్తి, తమ్మిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.



శ్రీనివాసరెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న కొమ్మాలపాటి, వెన్నా



స్థలమూ.. రుణమూ..

● భూమిలేని పేదలకు ప్రభుత్వ వరం! ● మూడు సెంట్ల స్థలంతోపాటు రుణం పొందేలా చర్యలు

- ఆధార్, నరేగా జాబ్ కార్డు ఉంటే చాలు
- పీఎంఏవై గ్రామీణ్‌లో దరఖాస్తుకు అవకాశం
- మూడు జిల్లాల్లో 36వేల మంది దరఖాస్తు..
- ఈ నెలాఖరుకు ముగియనున్న గడువు

గుంటూరు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): నివాస స్థలం లేని గ్రామీణ ప్రాంత పేదలకు ప్రతి ఒక్కరికీ 3 సెంట్ల స్థలాన్ని ఇస్తానని ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి, అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ మేరకు త్వరలో అర్హులైన పేదలకు ప్రభుత్వం మూడు సెంట్ల స్థలం ఇస్తానని చెబుతోంది. వారందరికీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై)-గ్రామీణ పథకం కింద గృహ రుణాలు అందించి చేయూతగా నిలవాలని ప్రభుత్వం భావిస్తోంది. స్థలం వచ్చిన తరువాత దరఖాస్తు చేసుకుని, అది ఓకే అవడానికి సమయం పట్టే అవకాశం ఉండడంతో ముందస్తుగానే స్థలం లేని పేదలను కూడా పీఎంఏవై- జీ కింద గృహరుణానికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. అయితే ఈ విషయంపై సామాన్య ప్రజలకు తగినంత అవగాహన లేకుండా పోయింది. అందువల్ల వారంతా ఈ దరఖాస్తు ప్రక్రియకు దూరంగా ఉన్నారు. అలాంటివారికి కూడా అవగాహన కల్పించి, వారితో కూడా దరఖాస్తులు చేసుకునేలా గృహ నిర్మాణ శాఖను, సచివాలయ సిబ్బందిని సిద్ధం చేసింది.

మూడు జిల్లాల్లో 36వేల దరఖాస్తులు

ఇప్పటి వరకూ గుంటూరు జిల్లాలో 5,600 మంది, బాపట్ల జిల్లాలో 9,600 మంది, పల్నాడు జిల్లాలో 21,000 మంది ఈ స్కీము కింద దరఖాస్తు చేసుకున్నారు. గుంటూరులో సీఆర్డీఏ, మున్సిపల్ కార్పొరేషన్లు, పట్టణ ప్రాంతాలు అధికంగా ఉండడంతో దరఖాస్తులు ఒకింత తక్కువగా వచ్చాయి. పల్నాడు జిల్లాలో అత్యధికంగా 21వేల మంది దరఖాస్తులు చేసుకోగా, ఇంకా 28వేల మంది దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు. బాపట్ల జిల్లాలో కూడా మరో 15వేల మంది వరకూ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం ఉన్నట్లు చెబుతున్నారు. అలాంటి వారందరినీ ఈ నెలాఖరులోగా దరఖాస్తు చేసుకునేలా చేయలని అధికారులు ప్రయత్నిస్తున్నారు.

దరఖాస్తు.. చాలా సులభం

పీఎంఏవై గ్రామీణ దరఖాస్తు ప్రక్రియను ప్రభుత్వం అత్యంత సులభతరం చేసింది. సమీపంలోని సచివాలయానికి వెళ్లిగానీ, సొంతంగా గృహనిర్మాణ శాఖ వెబ్‌సైట్ ద్వారా గానీ దరఖాస్తు చేసుకునే వీలు కల్పించింది. దరఖాస్తుకు కావాల్సిందల్లా సదరు లబ్ధిదారుడి ఆధార్ కార్డు, గ్రామీణ ఉపాధి హామీ పథకం(నరేగా) జాబ్ కార్డు మాత్రమే. ఇంటి స్థలం లేకపోయినా, ఈ రెండింటినీ ఆధారం చేసుకుని దరఖాస్తును ప్రాసెస్ చేసేలా గృహనిర్మాణ శాఖ చర్యలు తీసుకుంది. కాగా జాబ్ కార్డు పొందే ప్రక్రియను కూడా సులభతరం చేసింది. ఎంపీడీఓ లాగిన్ ద్వారా అందించే ఈ జాబ్ కార్డును రెండే గంటల్లో అందించేలా చర్యలు తీసుకున్నారు. నవంబరు 30వ తేదీతో గడువు ముగియనున్న నేపథ్యంలో ఇలాంటి వెసులుబాట్లు కల్పించి సాధ్యమైనన్ని ఎక్కువ దరఖాస్తులు కేంద్రానికి వెళ్లేలా ప్రయత్నిస్తున్నారు. త్వరలో ప్రభుత్వం ఇచ్చే మూడు సెంట్ల పట్టా వివరాలను నమోదు చేసి ఇంటి నిర్మాణ ప్రక్రియను కూడా త్వరితగతిని ప్రారంభించేలా చేస్తున్నారు.



తగ్గుతున్న ధాన్యం ధరలు

- దగా పడుతున్న అన్నదాతలు
- లాభపడుతున్న మిల్లర్లు, దళారులు

ధాన్యాన్ని ఆరబోసుకుంటున్న మహిళ రైతులు

- 75 కేజీల బస్తా కేవలం రూ.1,300
- మద్ధతు ధరకు రూ.477ల వ్యత్యాసం
- కొనుగోలు కేంద్రాల్లో సాంకేతిక సమస్యలతోనే..

కొల్లూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ధాన్యం ధరలను దళారులు రోజురోజుకీ తగ్గించేస్తున్నారు. దీంతో అన్నదాతలు బస్తాకు రూ.477లు నష్టపోతున్నారు. కొల్లూరు మండలంలో ఈ ఖరీఫ్ సీజన్ సుమారు 8 వేల పైచిలుకు ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేశారు. ఈ నెల 19న కొల్లూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అట్టహాసంగా అధికారులు ప్రారంభించారు. రైతులు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర అందుతుందని భరోసా ఇచ్చారు. దీంతో రైతులు యంత్రాలతో కోత కోసి.. ధాన్యం ఆరబోసుకుని తేమ శాతం తగ్గిన తర్వాతే.. కేంద్రాలకు తీసుకుని వస్తున్నారు. తీరా ఇక్కడికి వచ్చాక.. సాంకేతిక లోపాలతో కొనుగోలు ప్రారంభం కాకపోవడంతో రైతులు నిరుత్సాహనికి గురయ్యారు. చేసేదేమీ లేక గత్యంతర పరిస్థితుల్లో ధాన్యం విక్రయించేందుకు దళారులను ఆశ్రయించారు. ఇదే అదునుగా భావించిన మిల్లర్లు, దళారులు తొలుత 75 కేజీల బస్తా రూ.1,450లకు కొనుగోలు చేశారు. రెండు రోజుల అనంతరం



ట్రాక్టర్ల ద్వారా తీసుకు వచ్చిన ధాన్యం బస్తాలను లారీల్లో లోడ్ చేస్తున్న కూలీలు

రూ.1,400కు తగ్గించారు. రోజుకో విధంగా ధరలలో మార్పులు చేస్తూ ప్రస్తుతం రూ.1,300కు నికరం చేసి కొనుగోలు చేస్తున్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలు, ధాన్యం నిల్వ చేసే పరిస్థితులు లేకపోవడం, పంట రుణాల చెల్లింపు.., రెండో పంటకు పెట్టుబడులు తదితర ంశాలతో.. రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో దళారులు చెప్పిన ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి దాపురించింది. దీంతో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పోలిస్తే రైతులు ఒక్కో బస్తాకు రూ.477 నష్టపోతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో సాంకేతిక లోపాలను సరిదిద్దడంలో జాప్యం వల్ల 8 వేల ఎకరాల్లో సుమారు 5 వేల ఎకరాల్లో పంట కోత పూర్తికాగా.. వచ్చిన ధాన్యాన్ని దళారుల చేతిలో పెట్టక తప్పలేదు. కేవలం కొద్దిమంది రైతులు మాత్రం.. ధాన్యాన్ని నిల్వ చేసుకునే సామర్థ్యం, సౌకర్యాలు ఉండటంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేందుకు సిద్ధమయ్యారు. ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరాలంటే వెంటనే కొనుగోలు కేంద్రాల్లో ఏర్పడిన సాంకేతిక సమస్యలను పరిష్కరించాలి.

హోరాహోరీగా ఏఎన్‌యూ వాలీబాల్ పోటీలు

నరసరావుపేట టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ఆచార్యా నాగార్జున విశ్వవిద్యాలయం అంతర కళాశాలల వాలీబాల్ పోటీలు బుధవారం హోరాహోరీగా సాగాయి. చలపతి ఇంజనీరింగ్ కళాశాల జట్టుపై.. వర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ జట్టు విజయం సాధించింది. ఆర్‌వీఆర్ జూనియర్ కాలేజీపై.. ధనలక్ష్మి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల జట్టు.. ఏపీఆర్‌డీసీ నాగార్జున సాగర్ జట్టుపై.. నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీ కాలేజీ జట్టు.. బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ టీమ్‌పై.. బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ టీమ్ విజయం సాధించాయి. ఈ జట్లు లీగ్ స్టేజ్‌కి చేరుకున్నాయి. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, శ్రీచైతన్య కళాశాల డీన్ కృష్ణ, లక్ష్య కళాశాల డైరెక్టర్ హరిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈదర ఆదిబాబు, ఎంఆర్‌కే సతీష్‌బాబు తదితరులు పోటీలను వీక్షించారు.



పోటీలలో పాల్గొంటున్న జట్లును అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తదితరులు



వాలీబాల్ పోటీలో హోరాహోరీగా తలపడుతున్న జట్లు

సికింద్రాబాద్, అనకాపల్లి ప్రత్యేక రైళ్లు

గుంటూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీ దృష్ట్యా గుంటూరు మీదగా సికింద్రాబాద్, అనకాపల్లి ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఎ.శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 07055 సికింద్రాబాద్ - అనకాపల్లి ప్రత్యేక రైలు డిసెంబరు 4 నుంచి మార్చి 26వ తేదీ వరకు ప్రతి గురువారం రాత్రి 10.10 గంటలకు బయలుదేరి నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి మీదగా మరుసటి రోజు వేకువ జామునకు ముందు 3 గంటలకు గుంటూరు, ఉదయం 11 గంటలకు అనకాపల్లి చేరుకుంటుంది. 07056 అనకాపల్లి - సికింద్రాబాద్ ప్రత్యేక రైలు డిసెంబరు 5 నుంచి మార్చి 3వ తేదీ వరకు ప్రతి శుక్రవారం సాయంత్రం 5.35 గంటలకు బయలుదేరి రాత్రి 11.50కి గుంటూరు, అర్ధరాత్రి దాటాక 12.48కి సత్తెనపల్లి, 1.23కి పిడుగురాళ్ల, 1.58కి నడికుడి, శనివారం ఉదయం 8.30కి సికింద్రాబాద్ చేరుకుంటుంది.



రాజ్యాంగం దినోత్సవంలో మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామకృష్ణ ప్రసాద్

ప్రపంచ దేశాల్లో మన రాజ్యాంగానికి విశిష్ట స్థానం

● రాజ్యాంగ దినోత్సవంలో జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్

ఏఎన్‌యూ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ దేశాలన్నింటిలోకి భారత రాజ్యాంగానికి విశిష్ట స్థానం ఉందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బుధవారం జరిగిన రాజ్యాంగ దినోత్సవంలో ఆయన ప్రసంగించారు. పార్లమెంటులో బలమున్నంత మాత్రాన ప్రభుత్వానికి ఇష్టానుసారంగా మార్పులు చేయడం లేదా దానిని విస్మరించి పరిపాలన చేయడానికి వీలు లేనివిధంగా రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగాన్ని రూ పొందించారన్నారు. రాజ్యాంగాన్ని సవరించే విషయంలో పార్లమెంటు అధికారమేమిటో కేశవానంద భారతి కేసు ఒక మలుపురాయిగా మిగిలిపోతుందన్నారు. ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే లా రాజ్యాంగంలో ఏ మార్పులు జరిగినా అవి చెల్లనివిగా మారిపోతాయన్నారు. అందరం కలిసికట్టుగా దేశ సమగ్రత కోసం పాటుపడాలన్నారు. వర్సిటీలో తమకు మాజీ ఉపకులపతులు విజయనారా యణరెడ్డి, హరగోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ రంగయ్య అందించిన జ్ఞానాన్ని నేటి విద్యార్థులకి అందించడానికి ప్రస్తుతం సిద్ధంగా ఉన్నామన్నారు. వీసీ ప్రొఫెసర్ కే గంగాధర్ మాట్లాడుతూ దేశంలో ప్రతిఒక్కరికీ రాజ్యాంగం పవిత్ర గ్రంథం లాంటిదన్నారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎం సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంలో అలాగే మూడు రాజధానుల వంటి చారిత్రాత్మక కేసులు నడిచినప్పుడు తాము రాజ్యాంగాన్ని పరిరక్షించే క్రమంలో ఎంతో నేర్చుకున్నామన్నారు. రెక్టార్ ప్రొఫెసర్ ఆర్ శివరామప్రసాద్ మాట్లాడుతూ దేశంలోని అన్ని అంగాలను సమగ్రంగా నడుపుతున్న ఒకే ఒక్క ప్రధాన చట్టంగా మన రాజ్యాంగం ఉండటం ఎంతో విశేషమన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కే వీరయ్య, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్ లింగరాజు, హైకోర్టు న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు, వర్సిటీ న్యాయ సలహాదారు, హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు, న్యాయ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎస్ విజయలక్ష్మి తదితరులు ప్రసంగించారు. న్యాయ విభాగపు విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది.

13న హిందూ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గుంటూరు(విద్య), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక మార్కెట్ సెంటర్‌లోని హిందూ కళాశాలలో వచ్చే నెల 13న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి రామకృష్ణమూర్తి తెలిపారు. బుధవారం కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరించారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుకేషన్ చదువుకున్న విద్యార్థులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.

నేడే భూమి పూజ

(5వ పేజీ తరువాయి)

ఆలయం నిర్మించాలని 2019కి ముందు టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. కృష్ణా నది తీరాన అత్యద్భుతంగా ఆలయ నిర్మాణానికి 25.417 ఎకరాలు కేటాయించింది. ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. వైసీపీ అధికారంలోకి వచ్చాక గత పాలకులు ఆలయ విస్తీర్ణాన్ని కుదించారు. కేటాయించిన భూమిలోనూ కోత పెట్టడంతో పాటు విస్తరణ పనులు రద్దు చేశారు. కూటమి ప్రభుత్వం వేంకటేశ్వరస్వామికి దేవాలయం విస్తరణ పనులకు మళ్లీ శ్రీకారం చుట్టింది.

ఇక మేమెందుకు..?

(5వ పేజీ తరువాయి)

కోరంలేక వాయిదా వేశారు.

విద్యార్థులకు విద్యాజ్యోతి

జడ్పీ ఉన్నత పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు డిసెంబర్ 15 నాటికి విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా తెలి పారు. నాలుగవ స్థాయీ సంఘం సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. స్టడీ మెటీరియల్ సరఫరాకు ఇప్పటికే టెండర్లు పూర్తిచేయడం జరిగిందన్నారు. మెటీరియల్ ఫైనల్ ప్రూఫింగ్ కోసం విద్యా శాఖ అధికారులకు పంపించామన్నారు. ఐదవ స్థాయీ సంఘ (మహిళా సంక్షేమం) సమావేశం తెనాలి జడ్పీటీసీ పిల్లి ఉమా ప్రణతి అధ్యక్షతన డిప్యూటీ సీఈఓ చౌప్పర కృష్ణ చాంబర్‌లో జరిగింది. ఆరవ సాయీ సంఘ (సాంఘిక సంక్షేమం) సమావేశం జడ్పీ వైస్ చైర్మన్ బత్తుల అనురాధ అధ్యక్షతన సీఈఓ వీర్ల జ్యోతి బసు చాబర్‌లో జరిగింది.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీలు ఓబుల్ రెడ్డి, జే వెంకట శివయ్య

ఎస్సీ, ఎస్టీ కేసు పెడతానంటున్న ఎంపీడీవో

ఒకటవ స్థాయీ సంఘం సమావేశంలో నాదెండ్ల జడ్పీటీసీ సభ్యుడు కాట్రగడ్డ మస్తాన్‌రావు ఆసక్తికరమైన విషయాన్ని ప్రస్తావించారు. అక్కడ ఒక వేలం పాట నిర్వహించే విషయం లో ఎంపీడీఓ జడ్పీ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని ఆరోపించారు. ఈ విషయం గురించి తాను మాట్లాడుతుంటే తనపై ఎస్సీ, ఎస్టీ కేసు పెడతానని ఎంపీడీవో బెదిరించడం అంటే మండలంలో ఏమి జరుగుతుందో అర్థం చేసుకోవాలన్నారు. అసలు కనీస సమాచారం లేకుండా జరిగిన సదరు వేలం పాటను రద్దు చేసి జడ్పీలో నిర్వహించాలని డిమాండ్ చేశారు.

నిధులు రాబట్టడంలో విఫలం

గుంటూరు జిల్లా పరిషత్‌కు రావాల్సిన నిధులు రాబట్టడంలో విఫలమయ్యారని రొంపిచర్ల జడ్పీటీసీ పిల్లి ఓబుల్‌రెడ్డి ఆరోపించారు. సమావేశాల అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. జడ్పీకి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.23 కోట్లు రావాల్సి ఉండగా.. కేవలం రూ.9 కోట్లు మాత్రమే వచ్చాయన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ నుంచి గడచిన 18 నెలల్లో రూ. 35 కోట్లు రావాల్సి ఉండగా కేవలం రూ.41 లక్షలు మాత్రమే వచ్చాయని చెప్పారు. రెవెన్యూ మంత్రి జిల్లాలో ఉన్నా ఎందుకు ఆయనను కలిసి వినతి పత్రం అందజేసి నిధులు విడుదల చేయించలేదని ప్రశ్నించారు.

రానున్న 40 రోజుల్లో..

- 30 లక్షల మిర్చి టిక్కీల విక్రయం జరిగేనా.?
- సంక్రాంతి నుంచి యార్డులో సీజన్ ఆరంభం
- కోల్డ్ స్టోరేజ్‌లలో నేటికీ 40 లక్షల టిక్కీల నిల్వ

గుంటూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మిర్చి సీజన్ మరో 40 పని దినాల్లోకి వచ్చేసింది. అయినప్పటికీ కోల్డ్ స్టోరేజ్‌లలో నిల్వ ఉన్న మిర్చి టిక్కీలు ఇంకా తరగడం లేదు. గతేడాది రైతులు, స్టాకిస్టులు భారీగా మిర్చి టిక్కీలు నిల్వ చేయడం, అంతకు ముందు సంవత్సరం నిల్వలు కారణంగా నేటికీ గుంటూరు, ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలోని శీతల గిడ్డంగుల్లో 40 లక్షల మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు మార్కెటింగ్ వర్గాలు లెక్కించాయి. ఏటా కోల్డ్ స్టోరేజ్‌లలో 10 లక్షల మిర్చి టిక్కీల నిల్వతో సీజన్ ప్రారంభమవుతుంది. అప్పుడు కొత్తగా వచ్చే మిరపకాయలు, స్టోరేజ్‌లలో నుంచి బయటకు తీసుకొచ్చినవి కలిపి విక్రయిస్తుంటారు. ఈ నేపథ్యంలో రాబోయే నెలా 10 రోజుల్లో కనీసం 30 లక్షల మిర్చి టిక్కీలు విక్రయం జరిగితే సీజన్‌లో ఎలాంటి సమస్య ఉండదు. లేకుంటే సీజన్ ప్రారంభం నుంచే నాన్‌ఏసీ, ఏసీ మిరపకాయలు యార్డుకు వస్తే ధరలు తగ్గే ప్రమాదం పొంచి ఉంటుంది.

40 లక్షల మిర్చి టిక్కీల నిల్వ

గత మిర్చి సీజన్‌లో ఎప్పుడూ లేని విధంగా గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీలో మిర్చి ధరలు పతనం అయ్యాయి. ఒక దశలో క్వింటాల్ ధర రూ.9 వేలకు తగ్గిపోయింది. దాంతో రైతులు పలుమార్లు రోడ్డెక్కి ఆందోళనలు నిర్వహించారు. అయినప్పటికీ ధరలు పెరగకపోవడంతో రైతులు, స్టాకిస్టులు ఈ ఏడాది మే నెలకు ముందే మిర్చిని కోల్డ్ స్టోరేజ్‌లలో నిల్వ చేశారు. అంతకు ముందు కూడా ఇదే పరిస్థితి ఉన్న కారణంగా ఈ సంవత్సరం జూన్ నెల రెండో వారం నాటికి గుంటూరు, ప్రత్తిపాడు పరిధిలోని శీతల గిడ్డంగుల్లో 75 లక్షల టిక్కీల వరకు స్టాక్ ఉండి పోయింది. అయితే ఆ తర్వాత అమ్మకాలు ఆశాజనకంగా జరగడంతో ఇప్పటి వరకు 35 లక్షల టిక్కీలు స్టోరేజ్‌ల నుంచి బయటకు తీసి విక్రయించారు. నేటికీ గుంటూరు ఏఎంసీ పరిధిలోని 34 కోల్డ్ స్టోరేజ్‌లలో 10,60,790 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు అధికారులు డేటా తీశారు. ప్రత్తిపాడు పరిధిలో కోల్డ్‌స్టోరేజ్‌లు 60కి పైగా ఉన్న కారణంగా వాటి ల్లో 29 లక్షల టిక్కీలు ఉండొచ్చని అక్కడి ఏఎంసీ అధికారుల ద్వారా వివరాలు తీసుకొన్నారు.



రోజుకు 70వేల టిక్కీల విక్రయం జరిగేనా..

రెండు ఏఎంసీల పరిధిలోని కోల్డ్ స్టోరేజ్ లలో నిల్వఉన్న మిర్చి టిక్కీలు గుంటూరు మిర్చి యార్డుకే విక్రయానికి తీసుకొస్తారు. ఈ నేపథ్యంలో రాబోయే 40 రోజులు ఎంతో కీలకమని అధికారవర్గాలు భావిస్తోన్నాయి. కొనుగోళ్లు పెంచాలని ట్రేడర్లను అధికారులు కోరుతున్నారు. సీజన్ నాటికి 10 లక్షల మిర్చి టిక్కీలకు మించి స్టోరేజ్‌లలో నిల్వవుండ కుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే ప్రస్తుతం రోజుకు 50 వేల టిక్కీలకు కొంచెం అటు ఇటుగా విక్రయం జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రోజుకు కనీసం 60 వేల నుంచి 70 వేల టిక్కీల విక్రయం జరిగితే సీజన్‌లో ఎలాంటి ఇబ్బందులు ఉండవని అంచనా వేస్తున్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఈపూరు ఎస్‌ఐగా వేణుగోపాల్ బాధ్యతల స్వీకరణ


ఎస్‌ఐ వేణుగోపాల్

ఈపూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఈపూరు ఎస్‌ఐగా కొరిటాల వేణుగోపాల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలో భాగంగా రాజుపాలెం నుంచి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా గ్రామాల్లో రాత్రి వేళల్లో గస్తీని పెంచుతామన్నారు. ఇప్పటివరకు ఎస్‌ఐగా విధులు నిర్వహించిన మాదాల ఉమామహేశ్వరరావు నరసరావుపేటకు బదిలీపై వెళ్లారు.

ఈపూరు సీహెచ్‌సీ వైద్యురాలిగా నగీన...



ఈపూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఈపూరు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలుగా షేక్ నగీన బుధవారం విధుల్లో చేరారు. డాక్టర్ నగీన కాటూరి మెడికల్ కళాశాల నుంచి బదిలీపై వచ్చారు. ఈపూరులో ఖాళీగా ఉన్న జనరల్ వైద్యురాలి పోస్టును భర్తీ చేసినట్లు సూపరింటెండెంట్ హేమలత తెలిపారు. గైనకాలజిస్ట్ పోస్ట్ ఒక్కటే ఖాళీగా ఉందన్నారు.

వినుకొండ ప్రభుత్వ వైద్యశాలలో డీసీహెచ్ అధికారి తనిఖీ

వినుకొండ టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): వినుకొండ ప్రభుత్వ వైద్యశాలను డీసీహెచ్ అధికారి ప్రసూన బుధవారం తనిఖీ చేశారు. డిసెంబరు 5, 6 తేదీల్లో ఢిల్లీకి చెందిన వైద్య బృందం వినుకొండ వైద్యశాలను పరిశీలించనున్న నేపథ్యంలో సిబ్బంది అందరూ సిద్ధంగా ఉండాలని, అందరూ బాధ్యతగా పనిచేసి నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ స్టాండర్డ్స్‌పై మెరుగైన ఫలితాలు సాధించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం వైద్యశాల ఆవరణను పరిశీలించి పలు సలహాలు అందజేశారు.

ద్విచక్ర వాహనాలు ఢీ: యువకుడికి తీవ్ర గాయాలు

యడ్లపాడు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి నుంచి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే మార్గంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్కూటీని మోటార్‌సైకిల్ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అప్పల వేణు జాతీయ రహదారివైపు నుంచి తహసీల్దార్ కార్యాలయానికి వెళుతుండగా వెనుకగా వచ్చిన మరో మోటార్ సైకిల్ ఢీకొంది. దీంతో వేణు కాలికి తీవ్రగాయమైంది. గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించగా సంఘటనా స్థలానికి చేరుకున్న ఈఎంటీ వెంకటేష్, పైలట్ రవితేజలు గాయపడిన వేణుకు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం చిలకలూరిపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలేరమ్మ దేవాలయ పునఃనిర్మాణానికి శంకుస్థాపన

వినుకొండ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పోలేరమ్మ దేవాలయం పునఃనిర్మాణానికి పట్టణ పురోహితులు ఎడవల్లి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. పోలేరమ్మ తల్లి భక్తబృందం ఆధ్వర్యంలో గణపతి పూజ పోలేరమ్మ తల్లి ఆవాహన అనంతరం శంకుస్థాపన చివరగా లక్ష్మీ గణపతి దుర్గ హోమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

జూదరుల అరెస్టు

వినుకొండ టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): వినుకొండ పట్టణంలోని శివయ్య స్థూపం సెంటర్‌లో నంబర్లు ఆట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ ప్రభాకర్ బుధవారం తెలిపారు. వారివద్ద నుంచి సుమారు రూ.17,750 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

నరసరావుపేట టౌన్. నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణంలోని కోటబజార్, పులుపులవారి వీధిలోని వీరాంజనేయ సహిత యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ రాతి నిర్మాణానికి కందకట్ల రంగనాయకులు, అనురాధ దంపతులు రూ 1,00,116లు విరాళం బుధవారం కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వనమా సాంబశివరావు, వనమా కృష్ణ, కోడూరు శివశ్రీనుబాబు, బత్తుల విష్ణు, రాచూరి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

'బ్రాహ్మణులను కించపరిచే వారిపై చర్యలు తీసుకోవాలి'

వినుకొండటౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణులను కించపరిచేలా పాటలు పాడుతున్న పల్లవోలు రమణ, సారయ్య, భారత నాస్తిక సమాజం సభ్యులపై తగు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య, వినుకొండ నియోజకవర్గ బ్రాహ్మణ సేవా సంఘాలు డిమాండ్ చేశారు. పట్టణంలోని బ్రాహ్మణ భవన్‌లో బుధవారం జరిగిన సమావేశంలో బ్రాహ్మణ పెద్దలు సురేష్‌బాబు మాట్లాడుతూ సాటికులాన్ని అవమానపరుస్తూ హేయంగా ఆచారాలను, సంప్రదాయాలను, వస్త్రధారణను, జంధ్యాన్ని అవమానించడం తగదని హితవు పలికారు. సమావేశంలో బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు గాలి శ్రీనివాసరావు, బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర సభ్యులు, వినుకొండ నియోజకవర్గ బ్రాహ్మణ సేవా సంఘ సభ్యులు ఎం.సత్యనారాయణ, బి.సుబ్రహ్మణ్యం, బి.రవికుమార్, బి.బుచ్చిరాజు, రాష్ట్ర సంక్షేమ సమాఖ్య అర్చక పురోహిత విభాగ ఉపాధ్యక్షుడు డి.చంద్రశేఖరశర్మ, పి.సుబ్బయ్యశాస్త్రి, నారాయణం ఆనందాచార్యులు పాల్గొన్నారు.

దేశానికి దిక్సూచి భారత రాజ్యాంగం

● భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు


పోలీస్ ప్రధాన కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఏఎస్పీ సంతోష్, అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగం దేశానికి దిక్సూచి వంటిదని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. బుధవారం నరసరావుపేట పట్టణంలో దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గోదా రమేష్ కుమార్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆమోద వజ్రోత్సవ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కళాశాల నుంచి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ జరిగింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడాలేని అత్యుత్తమ రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన గొప్పవ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌అన్నారు. కార్యక్రమంలో వంకాయలపాటి రవి, చేపూరి వెంకటరావు, పూనురు కృష్ణకుమారి, వెన్నా రవీంద్రరెడ్డి, కాసా రాంబాబు, అప్పిశెట్టి వెంకటేశ్వరరావు, అమ్మజిలానీ, చింతిరాల బాలు, మడకా శివప్రసాదు, సంజీవరావు, తాళ్ళూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

● నరసరావుపేట లీగల్: భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని బుధవారం పల్నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి అదనపు ఎస్పీలు జేవీ సంతోష్, సత్తిరాజు, పోలీస్ అధికారులు ఘనంగా నివాళులు అర్పించారు. ఏఆర్ అదనపు ఎస్పీ సత్తిరాజు సిబ్బందితో ప్రమాణం నిర్వహించారు.

● భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం కోర్టు భవనాల్లోని ప్రధాన సీనియర్ సివిల్ న్యాయాధికారి కోర్టులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన సీనియర్ సివిల్ న్యాయాధికారి కె.మధుస్వామి న్యాయాధికారులతో, సిబ్బందితో రాజ్యాంగ పీఠిక పఠనాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయధికారులు ఎస్ లావణ్య, ఆర్ ఆశీర్వాదం పాల్, ఏ సలోమి, ఎం స్వాతి సిబ్బంది పాల్గొన్నారు.

● స్థానిక ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ కే.సోమయ్య అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు మురళీకృష్ణ, తారా లక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

● వినుకొండ: స్థానిక ఎస్‌ఎస్పీ కాలనీలోని జడ్పీ హైస్కూల్‌లో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మోడల్ ఎన్నికలను బుధవారం నిర్వహించారు. ఎన్నికలలో పాఠశాల విద్యార్థులు కొంత మంది పోటీ చేసి నామినేషన్ వేయడం ఉపసంహరణ చేయటం జరిగింది. చివరిగా విద్యార్థులతో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వీరప్పయ్య పర్యవేక్షణలో సోషల్ టీచర్ కె.ఎలిజిబెత్ రాణి నిర్వహించారు.

● యడ్లపాడు: మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. యడ్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎం విజయభారతి రాజ్యాంగం గొప్పదనాన్ని, రాజ్యాంగ రూపకల్పనలో అంబేడ్కర్‌కృషిని వివరించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నేషనల్ దళిత్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్‌డీఎస్‌ఎఫ్)కు చెందిన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులతోపాటు, మెమెంటోను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, మహేష్, సుధీర్, వెంకట్, అనూరాధ, ఎన్‌డీఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

● నాదెండ్ల: మండలంలోని చిరుమామిళ్ళ, గణపవరం గ్రామాల్లో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిరుమామిళ్ళ నడికట్టు రామిరెడ్డి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు కిషోర్ ఆధ్వర్యంలో సమానత్వం, సెక్యూరిజం, ఫెడలిజం వంటి మూల విలువలపై అవగాహన కల్పించారు. గణపవరంలోని సీఆర్ కళాశాల ఆవరణలో డైరెక్టర్ చుండి రంగనాయకులు ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్ వివరించారు. ఆయా కార్యక్రమాల్లో అధ్యాపకులు నిరంజన్, నాగేంద్ర, సుధారాణి పాల్గొన్నారు.

● శావల్యాపురం: శావల్యాపురంలోని శ్రీరామ పబ్లిక్ స్కూల్‌లో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. క్విజ్, డిబేట్, డ్రాయింగ్ తదితర పోటీల్లో ప్రతిభ చూపిన భువనేశ్వరి, మీరావలి, నరేంద్ర, అనిల్‌కుమార్, సుదర్శన్, స్వప్నలకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వలేటి శివకృష్ణ బహుమతులు పంపిణీ చేశారు. కరస్పాండెంట్ కేవీఆర్ మోహన్ చంద్, ప్రిన్సిపాల్ రత్నకుమారి పాల్గొన్నారు.

● వినుకొండ టౌన్: పట్టణంలోని వెల్లటూరు రోడ్లో గల మాల మహానాడు కార్యాలయంలో వినుకొండ నియోజకవర్గ అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

● నూజెండ్ల: మండలంలోని నూజెండ్ల పీఎంశ్రీ జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు క్విజ్, వ్యాస రచన, డ్రాయింగ్, మాక్ అసెంబ్లీ విద్యార్థులతో నిర్వహించారు. పెద్దవరం ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ ధూపాటి రత్తమ్మ, హెచ్‌ఎం ఘంటా నాగేశ్వరరావు, నూజెండ్ల జడ్పీ పాఠశాలలో ఎంఈవోలు కే సత్యనారాయణ, ఎన్ రవిచంద్ర, హెచ్‌ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నూజెండ్ల సచివాలయంలో ఎంపీడీవో పీ ఉమాదేవి, సర్పంచ్ వీర్ల వెంకట స్వామి, టీడీపీ నాయకులు ఎల్.సూరిబాబు, గంగినేని బ్రహ్మయ్య పాల్గొన్నారు.

● ఈపూరు: స్థానిక ఎంపీడీవో కార్యాలయం, హైస్కూల్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రాపర్ల జగ్గారావు, సర్పంచ్ గోనుగుంట్ల శ్రీనివాసరావు, హెచ్‌ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

● బొల్లాపల్లి: అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీడీవో పీ మాధురి బుధవారం ఘనంగా నివాళులర్పించారు.

● నరసరావుపేట టౌన్: స్థానిక ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో, ఎంఏఎం న్యాయ కళాశాలలో, ఎస్‌ఎస్ఎన్ కళాశాలలో, నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

● రొంపిచర్ల: తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నిర్మల అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. రెడ్డిపాలెంలోని పీఎం శ్రీ ఏపీ మోడల్ పాఠశాలలో ర్యాలీ జరిగింది.

డిమాండ్ ఆధారిత పంటలను రైతులు సాగుచేయాలి

● ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు


ఇక్కుర్రులో ఇంటింటికి తిరిగి రైతన్నా మీ కోసం పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు

నరసరావుపేట రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రైతే దేశానికి వెన్నుముక అని రైతులు వాణిజ్య పంటలకు తోడుగా మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను సాగుచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పిలుపునిచ్చారు. నరసరావుపేట మండలం ఇక్కుర్రులో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల శేయస్సుకోసం అన్ని విధాలా శ్రమిస్తోందని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న రాయితీలు, సంక్షేమ పథకాలను వివరించారు. రైతులు ఆధునిక వ్యవసాయం, మెళకువలు నేర్చుకోవాలని, లాభసాటి వ్యవసాయం చేయాలన్నారు. రైతులు పండిస్తున్న పంటలకు రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువులు వినియోగించాలన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా రైతులకు అన్ని విధాలా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

● వినుకొండ: మండలంలో పెద్ద కంచర్లలో రైతన్న మీకోసం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు ఛైర్మన్ ఎం. మురళీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా రైతుల సంక్షేమానికి చేపడుతున్న వివిధ స్కీములు గూర్చి రైతులకు తెలియజేశారు. వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై మేలైన విత్తనాలు, పొలం పిలుస్తోంది కార్యక్రమం, అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ లబ్ధి గూర్చి రైతులకు వివరించారు. ప్రతి రైతు ఈ సర్వేలో పాల్గొనాలని, వీటివల్ల కలిగే ఉపయోగాలు తెలియజేశారు. కార్యక్రమంలో లాంపాం శాస్త్రవేత్త ఉమాదేవి, మండల వ్యవసాయ అధికారి జి.వరలక్ష్మి, మార్కెటింగ్ శాఖ సూపర్‌వైజర్ పేరు రాఘవయ్య, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

డ్జాడ్జి బాల్‌లో ఎస్ఎస్ఎన్‌కు రజత పతకం

నరసరావుపేట టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థి ఎల్.యుగంధర్ 10వ జాతీయ సబ్ జూనియర్ డాడ్జిబాల్ ఛాంపియన్‌షిప్-2025-26 పోటీలలో రజిత పతకం సాధించాడని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్ సుధీర్ బుధవారం తెలిపారు. గుజరాత్‌లోని పాట్నాలో ఈ నెల 14 నుంచి 17 వరకు జరిగిన పోటీలలో ఈ ఘనత సాధించాడన్నారు. ఎల్.యుగంధర్‌ను కళాశాల అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్త, జాయింట్ సెక్రటరీ ఊటుకూరి వెంకట అప్పారావు, వైఎస్ ప్రిన్సిపాల్ పీ శ్రీనివాససాయి, పీడీ డాక్టర్ యక్కల మధుసూధనరావు, సిబ్బంది అభినందించారు.

గ్రామాల్లో నీటివనరుల అభివృద్ధికి ఐటీసీ తోడ్పాటు

● ఎంపీడీవో సీతారామయ్య

శావల్యాపురం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాలలో నీటివనరుల అభివృద్ధికి ఐటీసీ సంస్థ అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య అన్నారు. ఐటీసీ సంస్థ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఉమ్మడి వనరుల పునరుద్ధరణ, జీవ వైవిధ్య పరిరక్షణపై పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, ఉపాధి హామీ సిబ్బందికి బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐటీసీ డిప్యూటీ ప్రోగ్రాం ఆఫీసర్ రోశయ్య మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి వాటర్ షెడ్లు, చెక్ డ్యాంలు, నీటికుంటల నిర్మాణాలతో భూగర్భ జలాలను పెంపొందింపజేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఐటీసీ సంస్థ తరపున మొదటి విడతగా మండలంలోని కారుమంచి గ్రామాన్ని ఎంపికచేసి గ్రామంలో నీటివనరుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. డిప్యూటీ ఎంపీడీవో వివేకానంద, పరిపాలనాధికారి పద్మజరాణి పాల్గొన్నారు.

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి: హెచ్‌ఎం

నరసరావుపేట రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి తెలిపారు. మండలంలోని కోటప్పకొండలోని త్రికోటేశ్వర జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని లింగాయపాలెం గ్రామానికి చెందిన అనుములు గణేష్ ప్రసాద్ దంపతులు విద్యార్థులకు స్వెటర్లను బహూకరించారు. గత సంవత్సరం విద్యార్థులకు కూడా వీరు ఉన్ని దుస్తులు పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి తెలిపారు.

తెగుళ్ళ నివారణతోనే వరిలో అధిక దిగుబడులు

● ఆర్ఏఆర్ఎస్ లామ్ కో ఆర్డినేటర్ ఉమ

కృష్ణాపురం (శావల్యాపురం) నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): వరి పంటకు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టి తెగుళ్ళను నివారించడం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని ఆర్ఏఆర్ఎస్ లామ్ కో ఆర్డినేటర్ ఉమ అన్నారు. మండలంలోని పోట్లూరు రెవెన్యూ పరిధిలోని కృష్ణాపురంలో వరి పొలాలను వినుకొండ ఏడీఏ రవికుమార్, ఇన్‌చార్జి ఎంఏవో రామారావులతో కలసి బుధవారం పరిశీలించారు. ఉమ మాట్లాడుతూ వరిలో ఆకుచుట్టుపురుగు వ్యాప్తి చెందకుండా కెల్డాన్ ఎకరాకి 250గ్రాములు పిచికారీ చేయాలన్నారు. కేఎన్ఎం 1638, ఇతరరకాలకు ఎరువులు ఎక్కువగా వాడకూడదన్నారు. మంచుప్రభావం ఎక్కువగా ఉన్నందున అగ్గితెగులు సోకే ప్రమాదముందని, రైతులు దాన్ని ముందుగానే గుర్తించి వెంటనే సస్యరక్షణ చేసినట్లయితే నివారించవచ్చన్నారు.

సైక్లింగ్ పోటీలకు వశిష్ట కళాశాల విద్యార్థుల ఎంపిక

నరసరావుపేట టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు వశిష్ట జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ శివనాగేశ్వరరావు బుధవారం తెలిపారు. అండర్-18 విభాగంలో జక్కుల దేవప్రసన్నకుమార్, అండర్-16 విభాగంలో ముక్కర శశికుమార్ ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికయ్యారన్నారు. డిశంబరు 2న ఒరిస్సాలో జరగనున్న జాతీయ స్థాయిపోటీలలో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. తుళ్ళూరు మండలం మందడంలో ఈ నెల 19, 20 తేదీలలో జరిగిన పోటీలలో ఈ ఘనత సాధించారన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అసోసియేషన్ సహకారంతో ఈ పోటీలు నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ మద్దుల నరేష్‌కుమార్, ఛైర్మన్ మద్దుల కోటేశ్వరరావు, నర్రా శేషగిరిరావు, నల్లపాటి శ్రీకాంత్, భవిరిశెట్టి మదన రాజారావు, పీడీ వై సురేష్ అభినందించారు.


సర్టిఫికెట్లతో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు

ముగిసిన ఏటీఎల్ శిక్షణ కార్యక్రమం

నరసరావుపేట కల్చరల్, నవంబరు, 26 (ఆంధ్రజ్యోతి) నీతి ఆయోగ్, సమగ్ర శిక్ష, యూనిసెఫ్ ఆధ్వర్యంలో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఇన్‌చార్జులకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. శంకరభారతిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమం చివరి రోజు కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్.చంద్రకళ, నరసరావుపేట, సత్తెనపల్లి డివిజన్ ఉపవిద్యాశాఖాధికారులు షేక్ మహబూబ్ సుభాని, వై.ఏసుబాబు పల్నాడు జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజశేఖర్‌లు పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా పల్నాడు జిల్లాలోని 23 ప్రభుత్వ ఏటీఎల్ పాఠశాలల నుంచి పాల్గొన్న ఇన్‌చార్జిలు 8 ఎగ్జిబిట్లు తయారు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఈవో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ లక్ష్యమైన పది లక్షలమంది భావి శాస్త్రవేత్తలు తయారు కావడానికి శిక్షణ కార్యక్రమం దోహదం చేస్తుందని చెప్పారు. శిక్షణ కార్యక్రమానికి టెక్నికల్ పర్సన్స్‌గా వెంకట్, వాణిలు వ్యవహరించినట్లు నిర్వాహకులు తెలిపారు.

కార్మికుల నిరసన

నరసరావుపేట టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేటలోని గాంధీ పార్కు వద్ద ప్రగతిశీల కార్మిక సమాఖ్య, చైతన్య గ్యాస్ వర్కర్స్ యూనియన్ నాయకులు బుధవారం నిరసన తెలియజేశారు. దేశవ్యాప్తంగా కార్మికులు, కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లను అమలులోకి తీసుకొచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి టీ కొండారెడ్డి, కంబాల ఏడుకొండలు, ప్రగతిశీల కార్మిక సమాఖ్య శిఖినం సాంబయ్య, జె కృష్ణా నాయక్, కుల నిర్మూలన పోరాటసమితి కే కృష్ణ, ఎస్‌కే ఖాశీం, దాసరి శ్రీనివాసరావు, కేవీరెడ్డి, బంగారు బాబు, ఏవీరెడ్డి, శివ నారాయణ, అంజిరెడ్డి, రవికుమార్, సూర్యనారాయణ, పూర్ణ, చందు, జాన్సీ, రాము, సుజాత, సాంబశివరావు, వీర్ల వెంకటేశ్వర్లు, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

తుఫాన్ బాధితులకు అసిస్ట్ సంస్థ సాయం

● పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

చిలకలూరిపేట, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మొంథా తుపాను బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నందుకు స్థానిక సేవా సంస్థ అసిస్ట్ నిర్వాహకులను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం అభినందించారు. 400మంది మొంథా తుఫాన్ బాధితులకు రూ.4లక్షల విలువైన నిత్యావసరాలను వారు పంపిణీ చేశారు. మనకున్న దానిలో కొంతైనా నిరుపేదలు, నిరాశ్రయులకు అందిస్తే కలిగే అనుభూతి, మానసిక సంతృప్తి మాటల్లో వర్ణించలేమని ఈ సందర్భంగా ప్రత్తిపాటి అన్నారు. అసిస్ట్ సంస్థ అధినేత డాక్టర్ జే రంగారావు, అసోసియేట్ డైరెక్టర్లు జే కృష్ణహరీష్, ఎం.విష్ణుప్రియ, ఎంఎస్ఆర్‌సీ మూర్తి, జి.సూర్యనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ పి.రవిబాబు పాల్గొన్నారు.


పల్నాడు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సూరజ్ గనోరే నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న కారుచోల శాంతి

మాక్ అసెంబ్లీలో యడ్లపాడు విద్యార్థిని ప్రతిభ

యడ్లపాడు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా స్థాయిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో యడ్లపాడు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని కారుచోల శాంతి అత్యుత్తమ ప్రతిభ చూపింది. చిలకలూరిపేట నియోజకవర్గ స్థాయి మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో ప్రతిభ కనబరచి జిల్లా స్థాయి కార్యక్రమానికి ఎంపికైంది. పల్నాడు జిల్లా స్థాయిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో సైతం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అవార్డుకు ఎంపికైంది. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నరసరావుపేటలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఇన్‌చార్జి కలెక్టర్ సూరజ్ గనోరే నుంచి అవార్డును, ప్రశంసాపత్రాన్ని శాంతి అందుకుంది. ఈ సందర్భంగా శాంతిని హెచ్‌ఎం విజయభారతి, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ కమిటీ సభ్యులు అభినందించారు.


ర్యాలీలో ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి, తదితరులు

లేబర్ కోడ్లను రద్దుచేయాలంటూ నిరసన

నరసరావుపేట టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మిక చట్టాల్ని పునరుద్ధరించాలని, రైతులను తక్షణమే ఆదుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వీ రాధాకృష్ణమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం నరసరావుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక కర్షక వ్యతిరేక విధానాల నిరసిస్తూ భారీ ఎత్తున కార్మిక కర్షక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయాలని చూస్తోందని, ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్నటువంటి కార్మిక హక్కులను చట్టాలను కాలరాసిందన్నారు. కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పీ రాధాకృష్ణ మాట్లాడుతూ కౌలు రైతులకు, అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధరలేక రైతులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీ రాము, ఏ గోపాలరావు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులునాయక్, కార్య నిర్వాహణ జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రంగయ్య, ఎస్.శాంతి బాబురావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డీఆర్‌వో మురళికి వినతిపత్రం అందజేశారు.

ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి

వినుకొండ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సట్టు బజారులోని నాగేంద్రస్వామి మందిరంలో సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి వేడుకలు బుధవారం నిర్వహించారు. మహిళా భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో ఉత్సవ విగ్రహాల సంప్రోక్షణ కార్యక్రమం చేశారు. పట్టణ పురోహితులు ఎడవల్లి శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యం స్వామి ఉత్సవ విగ్రహాలకు కల్యాణం వైభవంగా నిర్వహించారు. చీతిరాల సురేష్, చీతిరాల రాజేష్ వారి కుటుంబ సభ్యులు ఆలయానికి ఉత్సవ విగ్రహాలు అందజేశారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు.

● నరసరావుపేట రూరల్: పట్టణంలోని సత్తెనపల్లి రోడ్డులోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఉన్న సుబ్రమణ్యస్వామి సుబ్రమణ్యషష్ఠి సందర్భంగా ప్రత్యేక అలంకరణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు.

● రొంపిచర్ల: మండలంలోని విప్పర్లలోని వల్లభేశ్వరస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలను ఆలయ అర్చకులు చందలూరి పరమేశ్వరరావుశర్మ నిర్వహించారు. పూజల్లో ఆలయ ధర్మకర్త మంత్రిరాజు సత్యనారాయణ పాల్గొన్నారు.

అయ్యప్పలకు సద్ది ఏర్పాటు


అన్నదానం చేస్తున్న జీడీసీసీబీ చైర్మన్ మక్కెన కుటుంబసభ్యులు

వినుకొండ టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాత శివాలయం ఆవరణలో జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు దంపతులు అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు అన్నసంతర్పణ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీప్రసన్న రామలింగేశ్వరస్వామి కోదండ రామా స్వామివార్ల దేవస్థానం అయ్యప్పస్వామి అన్నదాన కమిటీ వారి ఆధ్వర్యంలో 25 సంవత్సరాలుగా అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. అయ్యప్ప అన్నదాన కమిటీ టి.వెంకటరెడ్డి, రాపర్ల అనిల్, టి.శ్రీను, టి.సంజీవ రెడ్డి, వి.రంగనాయకులు, హెచ్.ఎల్లారెడ్డి, చిన్ని, ఐరామ్మూర్తి, డి.గురునాథం, శివాలయ చైర్మన్ బాలసుబ్రమణ్యం మక్కెన దంపతులను సన్మానించారు.